# నియోజకవర్గ తుది ఓటరు జాబితా ప్రచురణ


16లో...

**- జిల్లాలోని మొత్తం ఓటర్లు 921 - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ తుదిఓటరు జాబితాను ప్రచురించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాను రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండలపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు..




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 31, డిసెంబర్ 2024 16 పేజీలు


# బలి పీఠం మీద గిరిజన విద్యా




- నేను ఇంతే.. అంతా నాఇష్టం...?
- నేను చేసేదే శాసనం.. నా దారి అడ్డదారి..?
- ప్రాజెక్ట్ అధికారైనా నామాట వినాల్సిందే..?
- గిరి బాల్యాన్ని బలి కోరుతున్న ఆ అధికారి...?
- గతి తప్పిన గిరి విద్యను జిల్లా కలెక్టర్ అయిన గాడిలో పెట్టాలని వేడుకోలు
- గిరి విద్య పై గురి పెట్టకపోతే ముప్పు తప్పదా..?
- విద్యా శాఖా అధికారి తీరుతో ఏజెన్సీ విద్య ఎండ మావేనా...?
- గిరిజన విద్యకు విరోధి అంటున్న ప్రజా సంఘాలు
- ప్రాజెక్ట్ అధికారి మోనం గిరిబిడ్డలకు మరణ శాసనంగా మారనుందా...?
- నాలుగు నెలలుగా తెరుచుకోని ముత్తారం, కలిపాక పాఠశాలలు
- అడవి బిడ్డలను విద్యకు దూరం చేస్తున్న గిరిజన సంక్షేమ శాఖా
- ములుగు ఏజెన్సీలో అమలు కానీ ప్రాధమిక ఉచిత నిర్బంద విద్య
- ప్రాధమిక హక్కును పాతరేసిన అధికారి..?
- మూతబడుతున్న పాఠశాలలకు కారణం అతనేనా..?
- గిరి బిడ్డల బంగారు భవిష్యత్తు పై కమ్ముకున్న నిర్లక్ష్యపు కారు మబ్బులు..?
- అడవి బిడ్డలమనే మా పై ఈ చిన్న చూపా..?
- అధికారుల బిడ్డలు అయితే ఇలాగే చేస్తారా..? ప్రశ్నిస్తున్న ఆదివాసీలు
- ఆ అధికారి తీరుతో ఏజెన్సీలో పెరుగుతున్న నిరక్షరాస్యత
- సమర్పించుకున్న వారికి ప్రామోషన్స్..? లేకుంటే నో ప్రమోషన్..?
- మంత్రి గారు మోనం వీడేదెప్పుడు..?
- దృష్టి పెట్టకపోతే తిరుగుబాటే అంటున్న ఆదివాసీ సంఘాలు
- ప్రాజెక్ట్ అధికారికి తెలిసే ఇదంతా జరుగుతోందా..?
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం తగునా..?
- మసక బారుతున్న మన్యం విద్య
- యదా ప్రాజెక్ట్ అధికారి.. తధా ఐటీడీఏ అధికారులు..?
- ఆశ్రమ పాఠశాలల్లో గిరిజనేతర విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వడం పై రగులుతున్న నిరసన జ్వాలలు
- సిఆర్టి రీ నోటిఫికేషన్ పై వెనకడుగు వేయని డిడి..?

2 లో..



**ములుగు జిల్లా క్రైమ్**

**ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఏటూరునాగారం గిరిజన సంక్షేమ శాఖా చతికిల పడుతోంది.ఉచిత ప్రాథమిక నిర్భంద విద్యను అందించే అధికారులే గిరి బిడ్డల భవిష్యత్తుకు గుది బండగా మారినారా..? అడవి బిడ్డలను విజ్ఞానపు వెలుగులోకి తేవడానికి గిరిజన సంక్షేమ శాఖాలో తీవ్ర జాప్యం జరుగుతోందా..? అనే అనుమానాలు గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు సూక్ష్మంగా పరిశీలిస్తే అర్థం అవుతోంది.

## నూతన సంవత్సర వేడుకల్లో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్, డిసెంబర్30,ప్రభాత వార్త: నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ హెచ్చరించారు.


16లో...

## యాస్పిరేషన్ పారా మీటర్ల నమోదులో జాగ్రత్తలు పాటించాలి

**నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పొసమి బసు**

భూపాలపల్లి/గణపురం, డిసెంబర్ 30, ప్రభాతవార్త యాస్పిరేషన్ పారామీటర్ల నమోదులో జాగ్రత్తలు పాటించాలని నీతి అయోగ్ ప్రభరి అధికారి పొసమి బసు అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పొసమి బసు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యాన, సంక్షేమ, డిఆర్డీఏ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

16 లో..



# బలి పీఠం మీద గిరిజన విద్య

మొదటి పేజి తురువాయి..

**నేను ఇంతే...అంతా నాఇష్టం...?**

ఏజెన్సీ విద్య పైన శ్రద్ద పెట్టి శాఖలో తలెత్తిన సమస్యల పైన దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన సదరు గిరిజన సంక్షేమ విద్యా శాఖా అధికారి తానే అన్ని సమస్యలకు కేంద్ర బిందువుగా మారడం పై తీవ్ర చర్చనీయమవుతోంది. ఏటూరునాగారం ఐటీడీఏ విద్యా శాఖ పని తీరుతో ఉత్పన్నమవుతున్న సమస్యల పట్ల ప్రజలు, ఆదివాసీ సంఘాల ఆగ్రహానికి గత కొన్ని రోజులుగా గురి అవుతోంది. అయినా నేను మారను...నా రూటే సెపరేట్ అంటూ నేనింతే...అనే విధంగా సదరు అధికారి వ్యవహార శైలి ఉడడంతో ఆదివాసీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**నెలలు గడుస్తున్న తెరచుకోని గిరిజన పాఠశాలలపై నిర్లక్ష్యం ఎందుకు...?**

వెంకటాపురం మండలం పరిధిలో ఉన్న ముత్తారం, కలిపాక ఆదివాసీ గూడెలల్లో గిరిజన ప్రాథమిక పాఠశాలలు గత నాలుగు నెలలుగా ఉపాధ్యాయులు లేక మూతపడ్డాయి.ముత్తారం గిరిజన ప్రాథమిక పాఠశాల లో 34 మంది పేద ఆదివాసీ బిడ్డలు చదువుతున్నారు. ఈ పాఠశాలలో పని చేస్తున్న జ్యోతి అనే ఉపాధ్యాయురాలు బదిలీ అయ్యారు.సెప్టెంబర్ నెల నుండి ఇప్పటివరకు వేరొకర్ని నియమించలేదు.దీనితో పాఠశాల నాలుగు నెలలుగా వేసిన తాళం వేసినట్టే ఉంటోంది అని గ్రామస్తులు వాపోతున్నారు. అదేవిదంగా తిప్పాపురం గ్రామపంచాయతీలో ఉన్న కలిపాక గ్రామంలోని జిపిఎస్ పాఠశాలలో పని చేస్తున్న శారదా భాయి అనే ఉపాధ్యాయురాలు బదిలీ చేపించుకోని వెళ్ళినారని తెలుస్తోంది. 15 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో బోధించే వారు లేక 4నెలలు గా మూత పడిందని విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు పాఠశాలల ఉపాధ్యాయులు లేక పోవడంతో విద్యార్థులు తమ భవిష్యత్తును కోల్పోతున్నారని తల్లితండ్రులు చెప్తున్నారు. తమ గ్రామంలోని పాఠశాలలకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారని ఏటూరునాగారం ఐటీడీఏ విద్యా శాఖా అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు . అయినప్పటికీ అధికారులు తమ గ్రామానికి ఉపాధ్యాయులను పంపలేదని ఐటీడీఏ డి డి పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు కావాలని రోడ్డు ఎక్కి ధర్నా చేసినా కూడా ఫలితం లేకుండా పోయినట్లు ఆదివాసీలు తమ గోడు వెళ్ళబుచ్చుతున్నారు. తమ ఇష్టానుసారంగా బదిలీ చేసి ఎటువంటి నిబంధనలు పాటించలేదనేది ఇక్కడ స్పష్టం అవుతోంది. అంతే కాకుండా ఏటూరునాగారం మండలంలోని శంకరాజుపల్లి జీపీఎస్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాద్యాయుడు బదిలీ పై వెళ్లడంతో మరొక ఉపాధ్యాయుడిని నియమించకపోవడం వల్ల ఈ పాఠశాల మూత పడింది. ప్రస్తుతం ఈ భవనాన్ని అంగన్వాడీ గా మార్చారు. దీంతో అక్కడున్న విద్యార్థులు ప్రక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలకు వెళ్లడంతో అప్పడి నుంచి ఆ పాఠశాల మూతపడి ఉండడం గమనించాల్సిన విషయం. ఈ మండలంలోని వీరాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేసే దయాకర్ అనే ఉపాధ్యాయుడికి భౌతిక శాస్త్రంలో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి వచ్చింది. దీనితో అక్కడి నుంచి వెంకటాపూర్ మండలం బూరుగుపేట ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్ళినారు. బోధించే వారు లేక సదరు జిపిఎస్ పాఠశాల నేటికీ మూతపడి ఉంది. అలాగే కన్నాయిగూడెం మండలంలోని సర్వాయి జీపీఎస్ పాఠశాల ఉపాద్యాయుడు అశోక్ కుమార్ భౌతిక శాస్త్రంలో పదోన్నత పొందినాడు.తాడ్వాయి మండలం కొడిశల పాఠశాలకు బదిలీ మీద వెళ్ళినారు. దీంతో సర్వాయి జీపీఎస్ మూతపడింది. వెంకటరావుపల్లి జీపీఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బదిలీ చేసుకొని వెళ్లడంతో ఈ పాఠశాల కూడా మూసివేసి ఉంటోంది. కన్నాయిగూడెం జీపీఎస్ ఉపా ద్యాయుడు రవి పదోన్నతి రావడంతో ములుగు మండలానికి బదిలీ అయ్యారు.దీనితో ఈ పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు లేకపోయినా పాఠశాలకు వస్తూపోతూ ఉండడం ఎంతో హృదయ విధారకంగా ఉంది. మహబూబాబాద్ జిల్లాలో 103 గిరిజన ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 17 పాఠశాలలు ఉపాధ్యాయులు లేక పోవడం తెరుచుకోవడం లేదు. ఇక్కడ పని చేసే ఉపాధ్యాయులు కొందరు రిటైర్మెంట్ అవ్వడం, పదోన్నతులు లభించడం, బదిలీలు అవ్వడం వంటి పలు రకాల కారణాల వల్ల మూతపడ్డాయి.ఏజెన్సీ విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసి విద్యార్థుల బ్రతుకులను చిన్నభిన్నం చేస్తున్న విద్యాశాఖ అధికారి ఉన్నంత వరకు ఏజెన్సీ విద్య ఎప్పటికి ఎండమావే అని ఆదివాసీలు భావిస్తున్నారు.

**ప్రాజెక్ట్ అధికారి మోనం గిరి బిడ్డలకు మరణ శాసనంగా మారనుందా...?**

అత్యంత వెనకబాటుతనానికి గురి అవుతున్న ఆదిమ, గిరిజన తెగలను అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపించాలని సదుద్దేశం తో ఐటీడీఏ లను స్థాపించారు. ఐటీడీఏ లో ఉన్న 29 శాఖలల్లో విద్యా శాఖా ఎంతో కీలకమైనది. నేడు ఆదిమ, గిరిజన తెగలకు ఏదయితే లేక ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనకబడిపోతున్నారో ఆ విద్యను అందివ్వడంలో పూర్తిగా విఫలం అయ్యారని ప్రజలు అంటున్నారు. అందుకు నెలల తరబడి తెరచుకోని పాఠశాలలే ప్రత్యక్ష సాక్ష్యం.కొంతమంది ఉపాధ్యాయులు మారుమూల గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు రాకపోవడంతో విద్య వ్యవస్థ కుంటు పడుతోంది. తెరుచుకోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతోంది. దీని పైన గత కొన్ని రోజులుగా దిన పత్రికల్లో వస్తున్న వరుస కథనాలు పైన ప్రాజెక్ట్ అధికారి డిడి పోచం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పైగా సదరు విద్యాశాఖ అధికారి రాముడు మంచి బాలుడు అనే విధంగా ప్రాజెక్ట్ అధికారి రిజాండర్ ఇవ్వడం పైన సర్వత్రా చర్చ నీయాంశం అయింది. నిర్లక్ష్యంతో పేద విద్యార్థుల బ్రతుకులను బలిపెట్టిన డిడి పైన ఎందుకు అంత అభిమానం చూపాల్సి వస్తోందో అని ఆదివాసీ సంఘాలు తమ ఆక్రోశాన్ని వెళ్ళగక్కుతున్నాయి.విద్యార్థుల బ్రతుకులను నాశనం చేసే అధికారం ప్రాజెక్ట్ అధికారికి, డిడికి ఎవరిచ్చారంటూ ఆదివాసీలు మండిపడుతున్నారు. ఆదిమ తెగల సర్వతో ముఖాభివృద్ధికి బాటలు వేయాల్సిన ప్రాజెక్ట్ అధికారి, విద్యా శాఖా అధికారి ఉద్దేశపూర్వకంగా నిర్మాణత్మకంగా గిరిజన విద్యను మట్టుబెట్టిస్తూ ఉంటే నోరుమెదపక పోవడం గిరిజనుల్లో ఆందోళన కలిగిస్తోంది. దీనితో ప్రాజెక్ట్ అధికారి మోనం గిరి బిడ్డలకు మరణ శాసనంగా మారనుందా.. అనే అనుమానాలకు క్రమంగా బలం చేకూరుతోంది.

**మన్యంలో కోరలు చాస్తున్న నిరక్ష రాస్యత..** భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సెప్టెంబర్ మాసంలోనే ఏజెన్సీ విద్యను పటిష్టం చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. సీనియర్ ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు పెట్టి సలహాలు, సూచనలు తీసుకుని గతి తప్పిన ఏజెన్సీ విద్యను గాడిలో పెట్టినారు. కానీ ఏటూరునాగారం ఐటీడీఏ లో పని చేస్తున్న ప్రాజెక్ట్ అధికారి నేటికీ అలాంటి చర్యలేవి చేపట్టలేదని ఆదివాసీ సంఘాలు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. మసక బారుతున్న మన్యం విద్యను సరిదిద్దే ప్రయత్నం చేయకపోవడం పైన ప్రాజెక్ట్ అధికారి నిబద్ధతకు నిదర్శనం అని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఏజెన్సీ విద్య పైన శ్రద్ద పెట్టక పోవడం వల్ల మూతపడుతున్న పాఠశాలల సంఖ్య రోజు రోజుకి గణనీయంగా పెరుగుతున్నది. ఈ కారణంగానే నిరక్షరాస్యత ఏజెన్సీలో కోరలు చాస్తోందని ప్రజలు భావిస్తున్నారు..దీనికి తోడు డ్రాప్ ఔట్ విద్యార్థుల సంఖ్య కూడా పెరగడం ఏజెన్సీ వాసులను కలవర పెడుతోంది.

**బలి పీఠం పైన గిరిజన విద్య...** అడవి బిడ్డల బ్రతుకుల్లో విద్యా వెలుగులు నింపాల్సిన గిరిజన సంక్షేమ శాఖా.. వారి బ్రతుకుల్లో కారు చీకట్లను నింపుతోంది. పాఠశాలలు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు లేక పోవడంతో నిరూపయోగంగా మారినాయి. దీనితో ఆదివాసీ బిడ్డల బ్రతుకులు అడవి కాచిన వెన్నెలలా మారింది. ఉచిత ప్రాథమిక నిర్భంద విద్యను రాజ్యాంగం ప్రాథమిక హక్కుగా ఇచ్చింది. కానీ ములుగు ఏజెన్సీలో ప్రాథమిక హక్కుకు గిరిజన సంక్షేమ శాఖా చరమ గీతం పాడుతోంది. అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్టుగా విద్యాశాఖ అధికారి తీరును ప్రజలు తప్పు పడుతున్నారు. గిరిజన సంక్షేమ శాఖా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏజెన్సీ విద్య పతనావస్థకు చేరుకున్నది. గిరి విద్యను పట్టించుకునే వారు లేక బలి పీఠం పైన ఏజెన్సీ విద్య వేలాడుతోందని విద్యావంతులు అభిప్రాయ పడుతున్నారు.

**మంత్రి గారు మోనం వీడేదెప్పుడు..?**

గత కొన్ని రోజులుగా ములుగు జిల్లా ఏజెన్సీ మండలాల్లో గిరిజన విద్యా శాఖా ప్రజా సంఘాల నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. గిరిజన విద్యా శాఖా అధికారి లోపభూయిష్టమైన విధానాల వల్ల ఏజెన్సీ విద్య పతనావస్థకు చేరుకున్నది.గతి తప్పిన గిరి విద్యను గాడిన పెట్టే ప్రయత్నాలు చేయకుండా నేను ఇంతే, నా మాటే శాసనం అన్నట్టుగా విద్యా శాఖా తీరు ఉన్నది. దీని వల్ల ఆదివాసీల్లో ఆందోళన మొదలైంది. రిటైర్మెంట్, బదిలీలు, ప్రొమోషన్స్ వంటి వివిధ కారణాల కారణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడంలో గిరిజన విద్యా శాఖా విఫలం అయిందనే అపకీర్తి మూట కట్టుకున్నది. దీనితో పాఠాలు చెప్పే వారు లేక అనేక జిపిఎస్ పాఠశాలలు మూతపడ్డాయి. అంతే కాకుండా పెర్సెంటేజిల కోసం వార్డెన్లను జలగలాగా పట్టి పీడిస్తూ ఉన్నారనే వాదన బలంగానే వినిపిస్తోంది. ప్రమోషన్స్ విషయంలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగినట్లు ఉపాధ్యాయ సంఘాలు బాహటంగానే ప్రకటనలు గుప్పించిన విషయం తెలిసిన సంగతే.మొక్కు చెల్లించు కున్న వారికే ప్రమోషన్స్ ఇచ్చారనే విమర్శలు అనేకం ఉన్నాయి.సిఆర్టి నోటిఫికేషన్ విడుదల విషయం లో కూడా ఆదివాసీల ఆగ్రహానికి మరోసారి ఆ అధికారి గురయ్యారు.ఒక పక్క ఒప్పంద ఉపాధ్యాయులను క్రమబద్దీకరించాలని సమ్మె చేస్తూ ఉండగా నోటిఫికేషన్ ఇచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ తీసిన సిఆర్టి నోటిఫికేషన్లో ఏకంగా ఎస్సి రిజర్వుడు చేస్తూ ఇవ్వడం జరిగింది. ఎక్కడా ఎస్టీ అని లేక పోవడంతో ఆదివాసీ సంఘాలు, ధర్నాలు, రాస్తారోకోలు పెద్ద ఎత్తున చేస్తున్నారు . ఇలా రోజుకో కొత్త సమస్యతో గిరిజన సంక్షేమ శాఖా రచ్చకెక్కింది...పత్రికల్లో ఎన్ని విమర్శలు వచ్చినా ప్రాజెక్ట్ అధికారి కనీసం షోకాజ్ నోటీసు కూడా సదరు అధికారికి ఇవ్వలేదనే విమర్శలు ఉన్నాయి. దీని కారణంగా ప్రాజెక్ట్ అధికారికి తెలిసే ఈ అక్రమాలకు ఆ అధికారి పాల్పడుతూ ఉన్నారా ..? అనే అనుమానాలు ఏజెన్సీ ప్రజల్లో నెలకొన్నాయి. ఇటీవలే విద్యా శాఖా అధికారి తప్పేమి లేదని ప్రాజెక్ట్ అధికారి పత్రికలకు, ఆదివాసీ సంఘాలకు వివరణ ఇవ్వడంతో ఈ అనుమానాలు మరింత బలపడ్డాయని ఆదివాసీ సంఘాలు అంటున్నాయి. ప్రతి రోజు ఏదో ఒక సమస్యతో ఏటూరునాగారం గిరిజన సంక్షేమ శాఖా విమర్శలకు లోనవుతోంది. దీని పైన జిల్లా గిరిజన మంత్రి స్పందించి సమస్యను చక్కబెట్టాల్సి ఉండేది. కానీ ఎందుకు మోనం వహిస్తున్నారని ఆదివాసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం రాష్ట్రంలో విద్యలో నూతన సంస్కరణలు తీసుకొస్తాం అని పదేపదే చెప్తున్నప్పటికి గిరిజన సంక్షేమ శాఖా విద్యా అధికారి పైన చర్యలు తీసుకోక పోవడంలో ఆంతర్యం ఏమై ఉంటుందని గులాబీ పార్టీలో గుసగుసలు గుప్పు మంటున్నాయి. గిరిజనులకు విద్యను దూరం చేసేందుకే ఇలాంటి విధానాలను అనుసరిస్తోందని కారు పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు... ఇప్పటికైనా గిరిజన మంత్రి స్పందించి ఈ అధికారి పైన ఉక్కుపాదం మోపకపోతే ప్రభుత్వం కూడా గిరిజన విద్యా ద్రోహిగా గిరిజనుల ముందు దోషిగా నిలబడాల్సి ఉంటుంది అని మేధావులు అంటున్నారు. గురి తప్పిన గిరి విద్యను చక్కబెట్టకపోతే ఆదివాసీలకు ముప్పు



తప్పదు అని ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నట్లు తెలుస్తోంది.

**మా ఊర్లో బడి ఉన్నది. కానీ టీచర్ లేరు...**



**మిడెం.అర్జున్,ముత్తారం..** మా ఊర్లో బడి ఉన్నది కానీ టీచర్ లేరని ముత్తారం నివాసి మిడెం అర్జున్ వాపోతున్నారు. నాలుగు నెలల నుండి బడికి తాళం వేసే ఉంటోంది.పిల్లలు గతంలో నేర్చుకున్నది అంతా మర్చి పోతున్నారు.మా పిల్లల్ని చదివించుకుందాం అంటే చదువు చెప్పేవారు.మాకు టీచర్ ని పంపించమని ఐటీడీ ఏ అధికారిని అడిగితె ఇంత వరకు పంపలేదు. మాకు టీచర్ ని ఇస్తే మా పిల్లలు చదువు కుంటారు.మా బ్రతుకులు మారుతాయి.ముత్తారం గిరిజన పాఠశాలలో 34 మంది పిల్లలు ఉన్నారు. చదువుకొని మా బిడ్డల బ్రతుకులను చక్కదిద్దు కొనే అవకాశం లేకుండా పోయింది. ప్రభుత్వం మా గ్రామానికి టీచర్ని నియమించాలి.

**పంతుల్లు లేక పిల్లలు వాగులలో ఆటలాడుతున్నారు.. సోడి.చందరరావు**



కలిపామా గ్రామంలో బడి తెరవక ఐదు నెలలు అవుతోంది. మా గ్రామంలో పాఠశాలకు వెళ్లే 15 మంది విద్యార్థులు ఉన్నారు.పంతులు లేక పిల్లలు వాగుల్లో, పొలాల్లో ఎగురుతున్నారు. మాకు చదువురాదు. కనీసం మా బిడ్డలను అయినా చదివిస్తే బాగుంటుందని ఆశపడుతున్నాము. ఎంతమంది అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదు.ఆలూబాక రోడ్డు మీద గ్రామస్తులం అందరూ ధర్నా చేసినం.అయినా మాకు పంతుల్ని ఇవ్వలేదు. ప్రైవేట్ బడిలో చదివించుకోవడానికి డబ్బులు లేవు. మా బిడ్డల జీవితాలు నాశనం అవుతున్నాయి. గవర్నమెంట్ మాకు టీచర్ ని పంపిస్తే మా పిల్లలను చదివించుకుంటాం.

**డిడి అక్రమాలపై మంత్రి సీతక్క తక్షణమే విచారణ చేపట్టాలి... ఉయిక శంకర్,**



ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు.ప్రభుత్వం ఏజెన్సీ విద్య పైన ప్రత్యేక శ్రద్ద పెట్టాలి. అనధికారి కంగా ఆశ్రమ పాఠశాలల్లో గిరిజనేతర విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్నారు.గిరిజన సంక్షేమ శాఖా అధికారి నిష్పాక్షికంగా పని చేయాలి.గిరిజన విద్య పైన వివక్షత ఉండరాదు. జిల్లా మంత్రి సీతక్క ఈ అంశంపై దృష్టి సారించి గిరిజన విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి.డిడి అక్రమాలపై మంత్రి సీతక్క తక్షణమే విచారణ చేపట్టాలి.

**పిఓ విద్యాశాఖ అధికారి తప్పులను ఉపేక్షించి వెనకేసుకు రావడం సరైన చర్య కాదు.. పూనెం.ప్రతాప్,**జిఎస్పీ జిల్లా



వర్కింగ్ ప్రెసిడెంట్..గిరిజన విద్యా శాఖ అధికారిని మార్చితేనే గిరిజనులకు విద్య అందుతుంది.ప్రాజెక్ట్ అధికారి విద్య శాఖా అధికారి తప్పులను ఉపేక్షించి వెనకేసుకు రావడం సరైన చర్య కాదు. విద్యా శాఖా అధికారి పైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి. విద్యాశాఖ అధికారి చర్యల వలన ఏజెన్సీలో గిరిజన విద్య రోజురోజుకి అడుగంటుతోంది. ఇదేవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో గిరిజనులకు విద్య అందని ద్రాక్ష గానే మిగులుతుంది.

**గిరిజన సంక్షేమశాఖా అధికారుల తీరుతో విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయి.**

**.. కొర్స.నర్సింహామూర్తి,** ఏఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు.గిరిజన ఉప ప్రణాళిక నిధులతో మెరుగైన విద్యా, వైద్యం అందించాల్సిన పాలకులు కనీసం నాసిరకం విద్య, వైద్యం కూడా అందివ్వడం లేదు. 2023 24 రాష్ట్ర బడ్జెట్ లో 13 వేల కోట్ల రూపాయలు గిరిజన ఉప ప్రణాళిక నిధులు కేటాయించారు.అందులో సగం కూడా తెగల అభివృద్ధి ఖర్చు చేయలేదు. మారుమూల గ్రామాలు అయిన కలిపాక, ముత్తారం ఐటీడీఏ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక తాళం వేసి ఉన్నాయి.గిరిజన సంక్షేమ శాఖా అధికారుల తీరుతో విద్యార్థుల జీవితాలు నాశనం అయ్యాయి. వారి జీవితాలని నాశనం చేసే అధికారం డిడి పోచం కి ఎవరిచ్చారు. ఇది క్రూరమైన హత్యకంటే దారుణమైన దుశ్చర్య. వారి జీవితాలను బలి చేసినందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. గిరిజన సంక్షేమ శాఖా అధికారుల పైన క్రిమినల్ కేసులు పెట్టాలి.జాతీయ ఎస్సి ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం..



# హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

-వివరాలు వెల్లడించిన

సిఐ నాగార్జున రావు

-బుచ్చయ్య హత్యకు

భూతగాదనే కారణం..

-నేరాలకు పాల్పడితే కొత్త చట్టాల

ప్రకారం కఠిన చర్యలు తప్పవు

-కాటారం సర్కిల్

ఇన్స్పెక్టర్ నాగార్జున రావు

*కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ఇప్పలగూడెంలో దొంగిరి బుచ్చయ్య(57)ను హతమార్చిన సంఘటనలో ముగ్గురు నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాటారం సిఐ ఈ.నాగార్జున రావు తెలిపారు. ఈసందర్భంగా కాటారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ నాగార్జున రావు మాట్లాడుతూ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. మృతుడు దొంగిరి బుచ్చయ్య భార్య దొంగిరి సారమ్మ ఫిర్యాదు మేరకు నిందితులైన సోదారి పవన్ అలియాస్ రజినీకాంత్, సోదారి లింగయ్య, సోదారి శోభలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈనెల 27న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాటారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సైలు మ్యాక అభినవ్, ఏకుల శ్రీనివాస్ మరియు సిబ్బంది హత్య జరిగిన స్థలానికి చేరుకొని హత్యకు సంబంధించిన వివరాలను సేకరించి, క్లూస్ టీం రాజ్‌కుమార్, భూపాలపల్లి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫింగర్ ప్రింట్ బ్యూరో హత్య జరిగిన స్థలాన్ని పరిశీలించి హత్యకు సంబంధించిన వస్తువులను సీజ్ చేసినట్లు తెలిపారు. విచారణలో భాగంగా సోమవారం ముగ్గురు నిందితులను కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, సిబ్బంది కాటారం మండలకేంద్రంలోని ట్రైబల్ స్కూల్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారన్నారు. కాటారం శివారులో గల లావణ్ పట్టా 30గుంటల భూమి విషయమై మృతునికి నిందితులకు గత కొన్ని సంవత్సరాల నుండి భూతగాదా నడుస్తున్నట్లు తెలిపారు. ఇట్టి భూతగాదా విషయంలో అనేకసార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు నిర్వహించారని, కానీ అట్టి భూసమస్య పరిష్కారం కాలేదన్నారు. నిందితులు అట్టి భూమిని దున్నిన ప్రతిసారి భూమిని దున్నకుండా మృతుడు అడ్డుపడేవాడని, ఇట్టి భూసమస్యను మనస్సులో పెట్టుకొని నిందితులు పథకం ప్రకారం మృతుడిని చంపాలనే ఉద్దేశ్యంతో దుంగ కట్టెతో మృతుడిపై విచక్షణా రహితంగా దాడిచేశారని తెలిపారు. వెంటనే అక్కడికి మృతుడి భార్య, ఇద్దరు బిడ్డలు రావడంతో నిందితులు పరారైనట్లు తెలిపారు. కోన ఊపిరితో రక్తపు మడుగులో పడి ఉన్న మృతుడిని భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు అప్పటికే చనిపోయాడని నిర్ధారించినట్లు తెలిపారు.

ఈసందర్భంగా కాటారం సిఐ ఈ.నాగార్జున రావు మాట్లాడుతూ..భూవివాదాలు, వ్యక్తిగత వివాదాలు ఉన్నవారు వాటిని సామరస్యంగా గానీ, కోర్టులో గానీ, పోలీస్‌స్టేషన్‌లో గానీ పరిష్కరించుకోవాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని నేరాలకు పాల్పడితే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈసమావేశంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌తో పాటు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు శ్రీ నారాయణ విద్యార్థుల ఎంపిక

*గణపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 16 నుండి 22వ తేదీ వరకు భూపాలపల్లిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 45 కేజీల విభాగంలో ఉదయ్ తేజ్, అక్షిత, 47 కేజీల విభాగంలో ఆర్ రేవంత్, రక్షిత, 67 కేజీల పట్టిక ఎండి నూరుద్దీన్, 70 కేజీల విభాగంలో ఏ సుజిత్, లు ఎంపిక కాగ హన్మకొండ జేఎన్ఎస్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడ పోటీల్లో ఈ నెల 30నుండి వచ్చే నెల రెండు వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను చైర్మన్ ఎన్ .రవి, కరస్పాండెంట్ ఎ.భానుచందర్ , ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి పిఇటి దేవేందర్ , కార్తీక్ లు అభినందించారు.

## ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్న కౌన్సిలర్ సిపిఐ మహిళా విభాగం

*భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*



భూపాల పల్లి మున్సిపాలిటీ 25 వ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ మహిళల సమస్యల గురించి మాట్లాడితే వార్డు కౌన్సిలర్ మహిళలపై ఎదురుదాడి చేయడం సిగ్గు చేటు అని సిపిఐ మహిళా సంఘం నాయకురాలు పెద్దమాముల సంధ్య, బల్ల సత్యవతి అన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరఫున గెలిచి అభివృద్ధి పేరిట మూడు పార్టీలు మారి అభివృద్ధి చేశారో చెప్పాలని అందుబాటులో ఉంటాడని ఓట్లు వేసి గెలిపించిన తర్వాత కాలనీలో ఉండకుండా వేరే ఒకచోట నివాసం ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో వార్డు కౌన్సిలర్ పూర్తిగా విఫలమయ్యారన్నారు, కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా నీటి సమస్య పోతుల బెడద కుక్కల బెడద అంతర్గత పారిశుధ్యం స్ట్రీట్ లైట్లు ఇంకేమైనా సమస్యలు ఉన్న చెప్పుకుందామని అనుకుంటే అందుబాటులో లేకుండా వేరే చోట ఉండటం వల్ల స్థానిక మున్సిపల్ కమిషనర్ గారికి దృష్టికి తీసుకెళ్లిన తరుణంలో ఎవరైతే సమస్య పరిష్కరించాలని కోరుతారు వారి మీద గొడవ చేస్తే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఒక సిపిఐ పార్టీ వల్లనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఇష్టం వచ్చినట్లు బెదిరించే విధంగా మాట్లాడడం సమంజసం కాదని సిపిఐ పార్టీ వల్లనే నువ్వు కౌన్సిలర్ గా గెలిచావు అనే విషయాన్ని మర్చిపోవద్దని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.. 25 వ వార్డు మహిళా నాయకురాలు పల్లెర్ల రజిత నాగమణి మిగతా నాయకురాలు పాల్గొన్నారు.

## ఘనంగా సోమవతి అమావాస్య పూజలు

గణపేశ్వరుడు, నందీశ్వరునికి రుద్రాభిషేకం

పట్టు వస్త్రాలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ

భారీగా తరలివచ్చిన భక్తజనం

*గణపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం సోమవతి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్య క్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి గణపేశ్వ రునికి, పంచామృతాలతో రుద్రాభిషేక నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని, భవాని మాతను ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు పూలమా లతో అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు సోమవతి అమావాస్య సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



## ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు అందచేసిన ఫిర్యాదులు పరిష్కారానికి జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజల ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన 25 దరఖాస్తులను పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించి, అట్టి సమాచారం ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఏవైఎస్ నాయకులు

*చిట్యాల, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నేరెళ్ల సమ్మయ్య తండ్రి రాజ పోచయ్య అనారోగ్యం తో ఇటీవల మృతి చెందాడు . మృతుడి కుటుంబ సభ్యులను ఏవైఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పరమార్శించి , ఓదార్చారు. కార్యక్రమంలో ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, నాయకులు గుర్రం రాజేందర్, జన్నె యుగంధర్, గుర్రం అశోక్, నేరెళ్ల రమేష్, తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

గణపురం ఎస్ఐ రేఖ అశోక్

*గణపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త*

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు అన్నారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుడదని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ లకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి పై నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. 31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు లు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.




# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతగా జరుపుకోవాలి

**వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*

నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఒక ప్రకటనలో కోరారు. వేడుకలను నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకో వాలని, పోలీసు వారి సూచనలు పాటించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ముందస్తుగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్బంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్టమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించ దం జరుగుతుం దన్నారు. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించ బడుతాయని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించి, ఆంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలని ఎస్పి కోరారు.



## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**-కాటారం ట్రైబల్ బాలుర ప్రిన్సిపాల్ లాలు**

**-విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

*కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



గురుకుల పాఠశాలల్లో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం 6వ తరగతి నుండి 9వ తరగతు(బ్యాక్ లాగ్)ల్లో నోటిఫికేషన్ విడుదలైనట్లు కాటారం ట్రైబల్ బాలుర ప్రిన్సిపాల్ బి.లాలు సోమవారం ప్రకటనలో వెల్లడించారు. సంబంధిత వెబ్సైట్ ఆధారంగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఫిబ్రవరి 1వ తేదీ లోగా చేసుకోవాలన్నారు. బహుళ ఎంపిక ప్రశ్నలతో పరీక్ష ఆఫ్లైన్ మోడల్లో ఉంటుందని తెలిపారు. 31ఆగస్టు 2025నాటికి అభ్యర్థుల వయస్సు 5వ తరగతికి 13సంవత్సరాలు, 6కు 14, 7వ తరగతికి 15సంవత్సరాలు, ఎనిమిదవకు 16సంవత్సరాలు, 9వ తరగతికి 17సంవత్సరాలు ఉండాలన్నారు. అవసరమైన సర్టిఫికెట్ కులం, ఆదాయం, బోనోఫైడ్, ఆధార్, ఫోటోలతో మీసేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కావున ఇట్టి అవకాశాన్ని సంబంధిత విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని గిరిజ గురుకుల బాలుర కాటారం ప్రిన్సిపాల్ బి.లాలు తెలిపారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో తులతూగాలి

**-కాటారం మాజీ ఎంపిటీసీ-2 తోట జనార్ధన్**

*కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



ప్రజలంతా సుఖసంతోషాలతో తులతూగాలని పుట్ట మల్లన్న స్వామిని వేడుకున్నట్లు కాటారం మాజీ ఎంపిటీసీ-2 తోట జనార్ధన్ తెలిపారు. సోమవారం కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని సబ్‌స్టేషన్ పల్లెలో పుట్ట మల్లన్న స్వామి బోనాల జాతర నిర్వహించగా స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు పసుల శంకర్, అడువాల మొగిలి, అడువాల సమ్మయ్య, అడువాల సంతోష్, తోట సంతోష్, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**-కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్**

*కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మల్లికార్జున స్వామి వారిని వేడుకున్నట్లు కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ అన్నారు. కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని సబ్‌స్టేషన్ పల్లెలో సోమవారం నిర్వహించిన పుట్ట మల్లన్న స్వామి బోనాల జాతరలో పాల్గొని సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడి పంటలు సమృద్ధిగా పండాలని పుట్ట మల్లన్న స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి అంగోత్ సుగుణ, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత, సింగిల్ విండో డైరెక్టర్ భీమల సత్యం, జక్కు మొగిలి, పసుల రామచంద్రం, మాచర్ల రాజు, సత్యం, మాచర్ల రాజయ్య, చిలువేరి మహేష్, నాయిని కళ్యాణ్, మనోజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనం విడుదల చేయాలని వినతి

*మహాముత్తారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



స్వచ్ఛ పారిశుద్ధ్య కార్మికుల(స్కావెంజర్స్) గౌరవ వేతనం విడు దల చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారి యం.రాజేందర్‌కు సోమవారం డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.తిరుపతిలు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. జిల్లాలో 2024-25అకాడమిక్ విద్యాసంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కలిక ప్రాతిపదికన నియమితులైన స్వచ్ఛ కార్మికుల(స్కావెంజర్స్) గౌరవ వేతనాలు గత 6నెలల నుండి వారికి రావడం లేదని వినతిలో పేర్కొన్నారు. కావున చొరవ తీసుకొని వారి గౌరవ వేతనాలు విడుదల చేయించి అదేవిధంగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు.

## వరి ధాన్యంకు వెంటనే బోనస్ చెల్లించాలి

**-రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లయ్య**

*మహాముత్తారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తున్న వరిధాన్యానికిఇ వెంటనే బోనస్ చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లయ్య సోమవారం డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు సన్నాలు, దొడ్డు వడ్లకు బోనస్ క్వింటాలుకు రూ.500చెల్లిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక కేవలం సన్నాలకు మాత్రమే బోనస్ చెల్లిస్తామనడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. ఇటీవల విక్రయించినటువంటి సన్నవడ్లకు కూడా అనేక మంది రైతులకు బోనస్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. రైతుల ఖాతాలలో బోనస్ జమ కాకుండా నిర్లక్ష్యానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఇట్టి సమస్యపై వెంటనే దృష్టి సారించి రైతుల ఖాతాలలో బోనస్ జమ చేయాలని అన్నారు. తక్షణమే సమస్య పరిష్కారం చూపకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, మాజీ ఎంపిటీసీ శ్రీపతి సురేష్, పాలకుర్తి తిరుపతి, వేల్పుల అర్జయ్య, వేల్పుల ప్రభాకర్, పుట్టల పోచయ్య తదితరులు ఉన్నారు.

## మహదేవపూర్‌లో నాకాబంధీ

*మహదేవపూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



మహదేవపూర్ బస్టాండ్ జంక్షన్‌లో సోమవారం కాళేశ్వరం ఎస్సై చక్రపాణితో కలిసి మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ నాకాబంధి నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 10ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో సివిల్, టిజిఎస్పి సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## టోల్ వసూళ్లను తక్షణమే నిలుపుదల చేయాలి

**-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన జక్కు శ్రావణ్**

*కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని మేడిపల్లి(బస్వాపూర్) వద్ద కనీస మౌళిక వసతులు, రోడ్లు సక్రమంగా లేకుండా కనీస ప్రమాణాలు పాటించకుండా ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా నందు టోల్ వసూళ్లను తక్షణమే నిలుపదల చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయంపై 10వ నెల 19వ తేదీన దరఖాస్తు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ మూడు నెలల నుండి కనీస మౌళిక వసతులు కల్పించకుండా వాహనదారుల నుండి టోల్ వసూలు చేస్తున్నట్లు వినతిలో పేర్కొన్నారు. టోల్ చెల్లించే వారికి కనీస వసతులు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. కాళేశ్వరం నుండి హన్మకొండ వరకు నేషనల్ హైవే రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ గుంతలు, రోడ్లపై భారీ వాహనాలు వెళ్లిన ఎడ్లబండి గాడాలు ఉండడంతో ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది ప్రమాదాలకులోనై కొంతమంది మరణించిన దాఖాలాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత దరఖాస్తును పరిగణలోకి తీసుకొని తక్షణమే టోల్ వసూలును నిలుపుదల చేయుటకు ఆదేశాలు జారీ చేసి పూర్తిగా రోడ్లకు మరమ్మతులు చేసి వసతులను ఏర్పాటు చేయించాలని కోరినట్లు తెలిపారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ల బహుకరణ

*గణపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు గణపురం ఆంధ్ర బ్యాంకులో స్పెషల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మచ్చిక నాగరాజు సోమవారం తన తండ్రి పోశాలు జ్ఞాపకార్థం టీ షర్ట్ లను బహూకరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అందులో భాగంగానే తన వంతుగా క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ లను అందజేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో క్రీడాకారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమం లో రాకేష్, వాజిత్ , అఖిల్, ముజ్జు, బబ్బులు, బంటి, రాజు, కార్తీక్, వెంకీ, కృష్ణ, రామకృష్ణ, గణేష్ , చాణక్య, దయాకర్, పాషా, సాయి వర్ధన్ తిదితరులు పాలుగొన్నారు



# ప్రజావాణి కార్యక్రమం ద్వారా అర్జీలను స్వీకరించిన కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రెవెన్యూ, తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు అర్జీలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల నుండి వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 140 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్



నారాయణ, డీఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు




## అమిత్ షాను పార్లమెంట్ నుండి భర్త రఫ్ చేయాలి

*డిసెంబర్ 30, ప్రభాతవార్త బాలసముద్రం*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానపరచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని వామపక్షాల పార్టీల నేతలు డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద వామ పక్షపార్టీల హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం బోట్ల చక్రపాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి, సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, ఎంసిపి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నీలం రవి తదితరులు మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్ షా అహంకారపూరిత, అవమానకరంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. దేశానికి మనువాద మతోన్మాద భావజాలం ప్రమాదకరంగా మారిందన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం




తీసుకురావాల్సిన అవసరం ఉంద న్నారు. . ..ఈ కార్యక్రమం లో వామపక్ష పార్టీల జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య, రాగుల రమేష్, కర్ర రాజిరెడ్డి, వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, డి.తిరుపతి, కాడబోయిన లింగయ్య, మంద శంకర్, డి.భానునాయక్, ఎంఎస్ రావు, ఓరుగంటి సాంబయ్య, మంద సంపత్, రమ, వల్లెపు రాజు, నోముల కిషోర్, కె. కుమార స్వామి, జంపాల రమేష్, మంద మల్లేశం, కారు ఉపేందర్, రాధిక, శ్వేతా, కడారి సుదర్శన్, రమేష్, చారి, మంద భద్రయ్య, జూలూరు ఇందు వక్కల కిషన్, దామెర కొండ రమేష్, వడ్లకొండ అనిల్, గట్టు సాయి, ఉమాకార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సమానత్వంతో మెలగాలి

*శాయంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా ఉండాలని స్థానిక తహసిల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. మండలంలోని మైలారం దళిత కాలనీలో సోవవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ కల్వల సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. దళిత కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుత ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జక్కుల పరమేష్, ఎన్పీడీసీఎల్ ఏఈ చందూలాల్, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, ఆర్ఐ రమేష్, సీసీ కేదారి, మైలారం పంచాయతీ కార్యదర్శి రాజేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు

## విద్యా హక్కు చట్టానికి సరిగ్గా వ్యతిరేకంగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నిర్ణయం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం డిసెంబర్ 30:*



విద్యాహక్కు చట్టం ప్రకారం బోధ నేతర పనులలో ఉపాధ్యాయులను నియమించరాదు విద్యా హక్కు చట్టానికి సరిగ్గా వ్యతిరేకంగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ గారు నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలోని ఎమ్మార్సీలలో ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కంచే చేను మేసే విధంగా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హోదాలో ఇలాంటి ఉత్తర్వులు ఇవ్వడం శోచనీయం ! దీనిని సమగ్ర శిక్ష ఉపాధ్యాయులు తీవ్రంగా ఖండిస్తున్నారు. అలాగే అలాగే అన్ని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించి, గత 25 రోజులుగా చేస్తున్న సమగ్ర శిక్ష ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు

## సంతోషాల మధ్య నూతన సంవత్సరం వేడుక జరుపుకోవాలి

**.నేడు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.డీజేలు,**

*శాయంపేట ,డిసెంబర్ 30, ప్రభాతవార్త:*




సంతోషాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని పరకాల రూరల్ సిఐ పి.రంజిత్ రావు పిలుపునిచ్చారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. నేడు మండల వ్యాప్తంగా ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్సులు ఉపయోగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులను సూచించారు. దీంతో ప్రాణ నష్టం వాటిల్లుతున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఉండాలని కోరారు. యువకులు మద్యం సేవించి రోడ్లపై ఉండవద్దని, మద్యం సేవించి పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 10వ సారి రక్తదానం చేసిన ఈ.వి. సాత్విక

*ప్రభాతవార్త సుబేదారి డిసెంబర్ 30:*



యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ ఈ.వి. సాత్విక (ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి పీజీ పూర్తి) తలసేమియా పిల్లలకోసం తన పుట్టినరోజు పురస్కరించుకొని హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో 10వ సారి రక్తదానం చేశారు. ఆ సందర్భంగా రక్తదానం అనంతరం అక్కడే కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం హనుమకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య గారిని మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయి అందజేషీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, "రెడ్ క్రాస్ సొసైటీ ప్రజల్లో రక్తదానంపై అవగాహన పెంచుతూ యువత రక్తదాన సేవలో భాగస్వాములయ్యేలా ప్రోత్సహిస్తోంది" అన్నారు. ఆయన ప్రేరణతోనే నేను కూడా రక్తదానం మరియు సామాజిక సేవ చేస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, ట్రెజరర్ బి. పాపిరెడ్డి, పుల్లూరు వేణుగోపాల్ , రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు ఎం డి నేహాల్ , రజనీకాంత్ రవీందర్, రాజు, శివ తదితరులు పాల్గొని సాత్వికకు శుభాకాంక్షలు తెలిపారు.

## మెప్మా ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు

*ప్రభాతవార్త సుబేదారి:*

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు తయారు చేసిన కాటన్ దుస్తులు, పచ్చళ్ళు, కాటన్ బ్యాగులు విక్రయించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్ ను డీఆర్వో వై. వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు రజిత రాణి తదితరులు పాల్గొన్నారు.

# అజంజాహి మిల్లు కార్మికులకు నివాస స్థలాలను కేటాయించాలి

*డిసెంబర్ 30, ప్రభాతవార్త బాలసముద్రం*

:వరంగల్ లోని తెలంగాణ రైతు సంఘం కార్యాలయం లో సోమవారం మధ్యాహ్నం సోమ రామూర్తి అధ్యక్షత తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గోధుమ ల కుమారస్వామి రాష్ట్ర చైర్మన్, గడ్డం సదానందం సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు లు, శాంతిసంఘం జిల్లా నాయకులు డాక్టర్ అనిక్ సిద్ధిక్ , తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకు లు, సోమిడి శ్రీనివాస్ మహిళా ప్రాతినిదుల తో పాటు వివిధ ప్రాంతాల నుంచి 80 మంది ప్రతి నిదులు పాల్గొన్నారు. వరంగల్ తూర్పు, వరంగల్ పడమర, వర్ధన్నపేట, పరకాల నియేజక వర్గాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. టి ఆర్ ఎస్ ప్రభుత్వం అనుసరించిన విదానాలను ఈసడించుకున్న ప్రజలు టిఆర్ ఎస్ (కెసిఆర్)ను గద్దెదించి ఎన్నికల సమయంలో కాంగ్రెసు రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాలను విశ్వసించి గెలిపించు కున్నారని తెలిపారు. ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు ఒక కమిటీని నియమిం చి తద్వారా ఉద్యమ కారులను గుర్తించాలి, గౌరవ ప్రధంగా గుర్తిం పు కార్డులను మంజూ రు చేయాలి. స్వంత ఇండ్లు లేని ఉద్యమ కారులకు 250గజాల ఇంటి స్థలా న్ని ఇచ్చి పక్కా గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించడంలోనే తెలంగాణ అభివృద్ధి ఇమిడి ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణకు తల మాణికంలాగా ఉండిన వరంల్ లోని ఆజాంజాహి మిల్లు తొలిగించ బడటం పెద్ద నష్టమని అన్నారు. నష్టపోయిన కార్మికుల కు మిల్లు భూముల్లోనే కొంత బాగాన్ని ఇంటి స్థలాలకు కేటాయించా లని కోర్టు ఉత్తర్వులు న్నాయని టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసిఆర్ దానిని అమలు చేయలేదని చేయాలని ఎన్నికలకు ముందు చెప్పిన రేవంత్ రెడ్డి గారు నేడు ముఖ్య మంత్రిగా ఎన్నికైనారు. కాబట్టి వెంటనే వారు ఆజాంజాహీ కార్మికుల కు న్యాయంచేయాలని అలాగే మిల్లు భూముల ను జ్యుడిషియల్ ఎంక్వారీ జరిపించి భూకబ్జా దారుల నుండి రక్షించి ప్రభుత్వ ప్రయో జనాలకు ఉపయోగిం చాలని, నిజంగా నష్ట పోయిన ఉద్యమ కారు లకు గుర్తింపు కార్డుల తో పాటు తెలంగాణ ఉద్యమంలో నష్ట పోయిన వారికి, ఇతర కళాకారులకు కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ఉద్యమ కారుల కోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించా లని వేధికమీది నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## పేకాట రాయుళ్ళు అరెస్టు. ఇద్దరు వ్యక్తులు అరెస్టు, ఇద్దరు పరారు

*.శాయంపేట, డిసెంబ్బర్30, ప్రభాతవార్త:*

పేకాట శిబిరాల పై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించగా నలుగురు వ్యక్తులు పోలీసులు చూసి పారిపోతుండగా ఇద్దరి వ్యక్తులను టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని శాయంపేట పోలీసులకు అప్పగించారు. టాస్క్ ఫోర్స్ అధికారుల కథనం ప్రకారం పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని తహరాపూర్ (మాందారిపేట) గ్రామ శివారు గుట్టల్లో పేకాట ఆడుతుండగా నలుగురు వ్యక్తులను పట్టుకునే ప్రయత్నంలో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నట్టు ఇద్దరు వ్యక్తులు పరారైనట్లు టాస్కోర్స్ అధికారులు పేర్కొన్నారు. సదరు వ్యక్తుల నుండి 8 వేల ఒక వంద, ప్లే కార్డులను స్వాధీనం చేసుకొని శాయంపేట పోలీసులకు అప్పగించారని టాస్కోర్స్ అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్, టాస్క్ ఫోర్స్ ఎస్సై రంజిత్, దిలీప్, గౌస్, స్థానిక ఏఎస్ఐ కుమారస్వామి పాల్గొన్నారు

# న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

**31 రాత్రి విస్తృతంగా తనిఖీలు...**
**నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు**
**నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి**
**ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.శి , ఐపిఎస్ కోరారు.**



**ములుగు, డిసెంబర్ 29, ప్రభాత వార్త :** ఈ సందర్భంగా ఎస్పి మాట్లా డుతూ.... ఈనెల 31న రాత్రి ములుగు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తా మని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు.నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ వారి సూచనలు న్యూ ఇయర్ వేడుకలు 12:30గ లోపు ముగించుకోవాలి. రోడ్డు పైన కేక్ కటింగ్, న్యూ సెన్స్ చేసిన లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. బహిరంగ ప్రదేశాల్లో సౌండ్ బాక్స్ మరియు డీజే లను ఉపయోగించొద్దు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు. మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము. పై అంశాలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ గారు ప్రజలకు సూచించారు మరియు సంబంధిత పోలీస్ వారికి సహకరించగలరని మా మనవి.

# కుంటుపడుతున్న ఏజెన్సీ విద్య పైన ఆందోళన వ్యక్తం చేసిన సంఘాలు

**ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం**
**విద్యార్థుల జీవితాలను నాశనం చేసే హక్కు అధికారులకు ఎవరిచ్చారని మండిపాటు...**
**ఐటీడీ ప్రాజెక్ట్ అధికారి, డిడిల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్...**
**నాలుగు నెల్ల నుండీ పాఠశాలలు మూతపడితే ఏమి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు..**
**ఏజెన్సీ డిఎస్సి నిర్వహించాలి..ఏజెన్సీ విద్యను బలోపేతం చేయాలి..**



*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త,* ఏటూరునాగారం ఐటీడీఏ అధికారులు ఏజెన్సీ విద్యను నాశనం చేస్తున్నారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అటవీ శాఖా విశ్రాంతి భవనంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివాసీ సంఘాల నాయకులు అయిన ఉయిక శంకర్, పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ ఏటూరునాగారం గిరిజన సంక్షేమ శాఖా గిరిజన విద్యను భ్రష్టు పట్టిస్తోందని అన్నారు. గిరిజన ప్రాథమిక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక ఒక్కోటి మూత పడుతున్నాయన్నారు. పదుల సంఖ్యలో విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయుల నియమించడం లేదన్నారు. వెంకటాపురం మండలంలోని ముత్తారం, కలిపాక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూత పడ్డాయని విద్యా శాఖా అధికారి పైన మండిపడ్డారు. రెండు పాఠశాలల్లో 50 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గత నాలుగు నెల్లగా ఉపాధ్యాయులను నియమించ కుండా విద్యకు దూరం చేసిన దుర్మార్గుడు విద్యాశాఖ అధికారి అని అన్నారు. ఏజెన్సీ కి పట్టిన దరిద్రం అన్నారు. గిరిజన విద్యను దిగజార్చిన నయ వంచకుడు అన్నారు. విద్యా శాఖా అధికారి చేసిన తప్పులను ప్రాజెక్ట్ అధికారి సమర్ధించడాన్ని ఏజెఏసి తీవ్రంగా తప్పు పట్టింది. 317 జి ఓ ద్వారా వచ్చిన ఉపాధ్యాయుల కారణంగా ఏజెన్సీ విద్య మరింత పతనావస్థకు చేరువయిందన్నారు. నాణ్యమైన ఆంగ్ల విద్య దేవుడెరుగును కనీసం నాసిరకం విద్యకు ఆదివాసీ బిడ్డలు నోచుకోవడం లేదని విమర్శించారు. ఏకోపాధ్యాయ పాఠశాలలే అధికంగా ఉన్నా యన్నారు. ఏజెన్సీ విద్య కుంట పడడానికి ప్రాజెక్ట్ అధికారి చేతగాని తనమే అన్నారు. నాగారం గిరిజన సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో ని 29 పాఠశాలలు మూతపడడంతో ఆదివాసీ గిరిజన బిడ్డల బ్రతుకులకు తెరపడేలా చేసింది అధికారులే అన్నారు. ఉపాధ్యాయులు కావాలని అడిగితే ప్రజా ప్రతినిధి పైన కేసు పెట్టిన నియంత అన్నారు.నియంతలు ఎప్పుడు ప్రజలకు సేవ చేయలేరన్నారు. గిరిజన విద్యా ద్రోహిగా ఆదివాసీ సంఘాలు అభివర్ణించాయి. పాఠశాల పైన ఎటువంటి పర్యవేక్షణ లేదన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. పని సమయాల్లో చరవాణి తో కాలక్షేపం చేస్తున్నారని తెలియజేసారు. ములుగు వెలుగు యాప్ ని మళ్ళీ పునరుద్దరించాలని కోరినారు. గిరిజన విద్య నాశనం అవుతున్నా జిల్లా మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఉపాధ్యా యులు కావాలని ఆదివాసీలు ధర్నాలు చేస్తూ ఉంటే మంత్రి మౌనం దేనికి సంకేతం అని నిలదీశారు. ఆదివాసీ బిడ్డల బ్రతుకులను బలి చేసిన ప్రాజెక్ట్ అధికారి, డిడి ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... ఏజెన్సీ డి ఎస్సి నిర్వహించాలన్నారు. సిఆర్టి నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలన్నారు. పతనం అవుతున్న ఏజెన్సీ విద్య పైన జాతీయ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు... ఏజెన్సీ విద్య బలోపేతం కొరకు ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐటీడీఏ ను వేలమంది తో ముట్టడిస్తామని హెచ్చరించారు..జి ఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన పోలీసు అధికారులు

**అధికారులను ప్రశంసించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్.**

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్ తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా నమోదు ఇయిన ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరుగుతుంది అని అన్నారు. జిల్లాలో ప్రత్యేక బృందం ని ఏర్పాటు చేసి గత నెల రోజుల వ్యవధిలో నే 55 మొబైల్ ఫోన్లను కనిపెట్టి బాధితులకు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి అప్పగించడం జరిగింది. 2024 సంవత్సరంలో మొత్తం 404 మొబైలు రికవరీ చేయడం జరిగింది అని తెలిపారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్ లను పొందవచ్చునని తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు.ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేశ్, సిసిఎస్ కానిస్టేబుల్లు రాజ్ కుమార్, నాగరాజు, మధు, ఐటి విభాగం కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ ని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ అజయ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేశ్, సిసిఎస్ ఐటి విభాగం సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలి.

**అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్, జి.సంపత్ రావు**



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వారంలోగా పరిష్కారం కావాలని అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 50 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు రాగా రెవిన్యూ శాఖలో 13, గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్లు 03, జిల్లా ఉపాధి కల్పన అధికారి 03, ఇతరములు 24 దరఖాస్తులు వచ్చినవని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎం. సంపత్ రావు**



**ములుగు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించి, వారి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు తెలిపారు. నేడు ములుగు మండల కేంద్రం లోని నవభారతి మండల సమాఖ్య కార్యాలయంలో వివో ఏ ల రివ్యూ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ సంఘంలో లేని సభ్యులందరినీ సంఘంలో చేర్పించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎఫ్ పి జి (ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ గ్రూప్ లు) ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో పాల ఉత్పత్తులను పెంచడానికి మహిళా సంఘ సభ్యులకు రుణాలు అందించి పాడి గేదెలు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. పెరటి కోళ్ల పెంపకం పై అందరికీ అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచాలని సూచించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకల్లో ముందస్తుగా కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది అదనపు కలెక్టర్ గారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సతీష్, ఏపిఎం మహమ్మద్ పాషా, సీసీలు జవహర్, చంద్రమౌళి, సాంబయ్య, భీమా, లక్ష్మి, విజయ, సునీత మరియు వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు



వెంకటాపురం అర్బన్: ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు వెంకటాపురం సిఐ బండారి కుమార్ పోలీసు శాఖ తరుపున పౌరులందరికి, ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు.న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని క్రింది సూచనలను పాటించవల్సిందిగా విజ్ఞప్తి. నూతన సంవత్సర వేడుకలు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా (ఒకసారి పాత వార్తలను చూడండి) అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరు చున్నాము. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉంది. కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకోవాలి. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, ట్రిబుల్ రైడింగ్ నడిపే వారి పై నిఘ పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. 31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూరి చేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరు చున్నాము. అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. నూతన సంవత్సర వేడుకల గురించి ఎవరికి ప్రత్యేకమైన కార్యక్రమాలకు లేదా ఈవెంట్లకు పోలీస్ శాఖ ఎటువంటి అనుమతులు జారీ చేయలేదు. ఎవరైనా సరే నిబంధనలు ఉల్లంఘించి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఈవెంట్స్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయి. డి జె సౌండ్ సిస్టమ్స్ పెట్టి శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తూ, వృద్ధలకు, పేషంట్లకు, గర్భవతులకు, పిల్లలకు ప్రాణహాని కలిగే విధంగా చేసే వారిపై కఠిన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి, వాహనాలను/ఎక్విప్మెంట్ ను సీజ్ చేసి జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకొనబడును. కావున పై విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ పోలీసు వారితో సహకరించి పూర్తి శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి.

# నార్కోటిక్ స్నైపర్ డాగ్ తో ముమ్మరంగా పోలీస్ తనిఖీలు

**డ్రగ్స్ నీ పేలుడు పదార్థాలను పసిగడతాయి.**
**ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీలు చేపడుతాం**
**యువత మత్తుకు బానిస కావద్దు**
**డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం.**
**పసర ఎస్ ఐ ఏ.కమలాకర్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని గోవిందరావు పేట, పసర గ్రామాలను సోమవారం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పసర సి ఐ, జి.రవీందర్ సూచనల మేరకు ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా పసర మండల కేంద్రంలో ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో బస్టాండు పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ. ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగు తుందన్నారు . ఇవి మామూలు డాగ్స్ కాదు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగు తుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలం లో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని . డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత ముత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పసర ఎస్ ఐ ఏ. కమలాకర్ తెలిపినారు

# విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని పసర గ్రామంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం నాడు పసర రామా లయంలో నూతన కార్యవర్గం తెలంగాణ విశ్వబ్రహ్మణ కమిటి నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది . నూతన అద్యక్షునిగా తుంగతుర్తి రామాచారి, ఉపాద్యక్షుడిగా సురేంద్ర సురేష్, ప్రచారకార్యదర్జి బట్టజు బ్రహ్మాచారి, సహాయ కార్యదర్శి చింతోజు శ్రీనివాస్, కోశాధికారి సిరిపల్లె శ్రీనివాస్ చారీలను ఎన్నుకోవడం జరిగింది. వీరికి బాధ్యతలను గత సంఘం బాధ్యులు నేటివరకు ఉన్న అధ్యక్షులు రుద్రోజు సత్యనారాయణ చారి, అప్ప గించారు. నూతన కమిటీకమిటీ సత్యనారాయణ చారిని నూతన కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామాచారి మాట్లాడుతూ, నా ఎన్నికకు సహకరించిన వాళ్లకి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని అన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. సిగ్గుజు రవింద్రాచారి. పబ్బోజు రాములు, శ్రీరామొజు చితంభ్ర చారి, గాజుజో వెంకట చారి, రామగిరి బ్రహ్మాచారి శ్రీ నివాస్, సంతోష్,వెంకన్న,తదితరు పాల్గొన్నారు.

# నూతన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్**

గోవిందరావుపేట ప్రభాతవార్త



ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని సోమవారం నాడు పసర ఎస్సై అచ్చు కమలాకర్ తెలిపారు. మద్యం తాగి బండి నడిపి ప్రమాదాలకు గురికా వద్దని సూచించారు. న్యూ ఇయర్ వేడుకల్లో గంజాయి, డ్రగ్స్ తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, రోడ్లపై కేక్ కటింగ్, మద్యం సేవించి అల్లర్లకు పాల్పడం వంటి అసాంఘిక కార్య క్రమాలకు పాల్పడవద్దని హెచ్చ రించారు. అలాగే కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా డీజేలు అధిక శబ్దం వచ్చే బాక్సులు వినియోగించరాదని, బ్రీత్ అనలైజర్ తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహిస్తామని, రోడ్లు బహిరంగ ప్రదేశాలలో డీజేలు సౌండ్ సిస్టములు వినియోగిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు డిసెంబర్ 31 వ తేదీ అర్ధరాత్రి బృందాలుగా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని నిబంధనలు ఎవరు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని, న్యూ ఇయర్ వేడుకలు 12:30 ని లోపు జరుపుకోవాలని అన్నారు., అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని పసర ఎస్సై ఏ.కమలాకర్ తెలిపారు




# మేడారం లో పట్టుబడిన దొంగలు

**..ఆదివారంగద్దిలపై కిక్కిరిసిన భక్తులు ..**
**చోరీలకుపాల్పడిపట్టుబడి దుండగులు ..**
**గతవారం నుంచి నిఘు పెట్టిన పోలీసులు ..**
**చోరీ సంఘటన పై విచారిస్తు న్నా వైనం ..**
**పోటెత్తినభక్తులు,,**
**చోరీల్లో దొంగలు వార్తలో కథనం ప్రచురితమైనది**

**తాడ్వాయి ప్రభాతవార్త (డిశంబర్ 30)** మేడారంలో భక్తులరద్దీపెరిగింది పోటెత్తిపోతున్నారు ఆదివాలమైతె వేలు దాటుతున్నారు. గద్దెలభక్తులు పైకిక్కిరి పోవడం ఇదేఅదునుగ భావించిన దుండగులు చోరిలకు పాల్పడ్డారు. ఎండో మెంట్ అధికారుల సిసికెమెరాలు పనిచేయడంలేదు. పోలీసులు నిఘులేదు అందువల్లనే మామేడలోని గొలుసులను లాక్కెల్లారని ఇద్దరు మహిళా భక్తులు వాపోయారు. అదేవిదంగాదేవతలకు మొక్కుతుండగ వెనుకజేబులో నుంచిపర్సు కొట్టేశారని వెంకటాపురం(రీ) కుచెందినభక్తుడు తెలిపాడు భక్తుల్లో భయాందోళన నెలకొందని పోయిన ఆదివారం ఖిఖివార్త కథనం" ప్రచురితమైనది. స్పందించిన ఎండొమెంట్ పైఅదికారులు గద్దెలపై సిసికెమెరాల ను పనిచేసెటివి పెట్టమని సిబ్బందిని ఆధెసించినట్లు క్రాంతి కుమార్ తెలిపారు. గద్దెలపైవెంటన ఏర్పాటుచేయించారు. మరోకపక్కపోలీసు అదికారులు నిఘుపెట్టినట్టు తెల్సింది. ఈక్రమంలో ఆదివారంరోజున భక్తులు గద్దిలపై కిక్కిరిసిపోయారు. ఇదేఅదునుగా చేసుకుని ముగ్గురు దుండగులు గద్దెలపై చొరబడ్డారు.చోరికిపాల్పడెందుకు ప్రయత్నించారు. భక్తులుగమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మఫ్టిలో పట్టుకున్నట్లు తెల్సింది. ఆముగ్గురు దొంగలను అదుపులోకితీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ప్రతీఆదివారం భక్తులు బాగానెవస్తున్నారు. పొరుగు రాష్టాలనుంచి ప్రముఖులు వాహనాలలో వచ్చిఇక్కడనె ఉండిమరుసటిరోజు వెల్లుతున్నారు. ఎన్నోరొజులుగ ఈదుండగులు మేడారంపైకన్నేసి నట్లుంది అందుకనె ప్రతిఆదివారం, బుధ,గురు వారాలలో మేడారానికి వస్తు, చోరిలకుపాల్పడేది. కానిచిక్కకుండా చాకచక్యంగా తప్పించుకుని పోయినట్లుంది. కనిఈసారిమాత్రం పట్టుపడినట్లుంది.ఈవిషయం అప్పుడే దావనంలా మేడారమంతా తెల్సింది. మేడారంలో ఎవరినోట విందామన్నా, దొంగలమాటె అంటున్నారు. ఇదిలాఉండగ తాడ్వాయిలో సైతం అంతటా పాకింది పోలీసులకు మేడారంలో దొంగలు దొరికారట అనివైరల్ అయింది. ఏనొటవిందామన్నా దొంగలముచ్చటె వినపడుతుంది.ఈముగ్గరితోపాటు ఇంకెంత మంచిదన్నారు. వీళ్లముఠాఎక్కడ ఉంది ఏఊరుకుచెందినవారొ పోలీసులవిచారనలొ తేలనుందనె అంతటాఇదేమాట చర్చించుకుంటున్నారు. ..ఇద్దరుచోరీ,,,,తెరచాటుననలుగురు!! ఇద్దరుదుండగులు గద్దెలపైచోరికి పాల్పడేది. మరొకనలుగురు తెరచాటున మకాం వేసిఉండేదని పోలీసులకు అందినసమాచారం అనితెల్సింది. వీల్లందరిది మందమర్రీ ప్రాంతమని, మేడారం అయితె సులువుగ చోరీలుచేసి బతకవచ్నని మేడారం వచ్చినట్లు తెల్సింది. వీళ్లంతపోలీసుల అదుపులొ ఉన్నట్లుతెల్సింది.

# కాంట్రాక్టు ఉపాధ్యాయుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు..

**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 30(ప్రభాతవార్త).** మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల నిరవధిక సమ్మెకు 8వ రోజు సంఫీభావంగా మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మరియు బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి కాజా పాషా, కావేరి చిన్నికృష్ణ, కుమ్మరి చంద్రబాబు, గారె ఆనంద్, కాళ్ల రామకృష్ణ, మందపల్లి చంద్రం, రామ నర్సయ్య, ముత్తయ్య, మహేందర్, మందపల్లి సాగర్, పెంచికల లక్ష్మీనారాయణ, మాదారి రాంబాబ, పాషా, వేంపల్లి రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# అకారణంగా రైతు ఖాతాలను హోల్డ్‌లో పెట్టిన మేనేజర్

**-జిల్లాలోని జయ్యారం గ్రామ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నిర్వాకం**

**-నిబంధనలకు విరుద్ధంగా ఖాతాలను హోల్డ్‌లో పెట్టిన మేనేజర్**

**-రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న మేనేజర్**

**-చర్యలు తీసుకోవాలంటూ గ్రీవెన్స్‌లో పిర్యాదు**

*మహబూబాబాద్,డిసెంబర్30,(ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్ని బ్యాంకుల అధికారులకు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినా కొంతమంది అధికారుల తీరు మాత్రం మారడం లేదు. వివరాల్లోకి వెళితే జిల్లాలోని చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన రైతు ఆకుల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం గత పది సంవత్సరాల నుండి సదరు ఇండియన్ బ్యాంకులో క్రాప్‌లోన్ తీసుకుంటూ ప్రతి యేడాది వడ్డీ చెల్లిస్తూ రెన్యూవల్ చేసుకుంటున్నాను. గత సంవత్సరం నా ఖాతాలో రైతుబంధు డబ్బులు పడకముందే నా బ్యాంకు ఖాతాను బ్యాంక్ మేనేజర్ హోల్డ్‌లో పెట్టారు. రైతు బందు డబ్బులు పడ్డ తర్వాత లోన్ రెన్యూవల్ చేసుకోవడానికి వెళ్లగా మీ అకౌంట్ హోల్డ్‌లో ఉందని మొత్తం లోన్ కట్టి రెన్యూవల్ చేసుకోమని బ్యాంకులో పనిచేసే ఉద్యోగి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నా అకౌంట్ ఏ విధంగా హోల్డ్‌లో పెట్టారని మేనేజర్‌ను ప్రశ్నించగా అది అలాగే ఉంటది ఇక్కడ సిస్టం ఇంతే మేము చెప్పినట్లే చేయాలని దురుసుగా ప్రవర్తించాడు. నా ఒక్కడికే కాకుండా కొంతమంది రైతుల పరిస్థితి కూడా ఇదే రీతిలో ఉండడంతో గత రెండు నెలల క్రితం ఇండియన్ బ్యాంకు మేనేజర్ చేసే అరాచకాలపై వార్త దినపత్రికలో కూడా ప్రచురించడం జరిగింది. కాని ఇంతవరకు సంబంధిత అధికారులు ఎవరూ కూడా దీనిపై



చర్యలు తీసుకోలేదు. దీంతో సదరు రైతు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ లో పిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరారు.

## నల్గొండలో జరిగే శతజయంతి ఉత్సవాలకు బయలుదేరిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు

**ఉద్యమాలతో పుట్టిన చరిత్ర సిపిఐ ది . మండల కార్యదర్శి ఊట్కూరి రాములు**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

కమ్యూనిస్టు లకు పుట్టిన ఇల్లు నల్గొండ లో జరిగే సిపిఐ బహిరంగ సభకు మండల నాయకులు. శత జయంతి ఉత్సవాలకు బయలు దేరినట్లు సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ ఊట్కూరి రాములు ఈ సందర్భంగా తెలిపారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.1924



డిసెంబర్ 30న చైనాలో పుట్టిన కమ్యూనిస్టు పార్టీ సాయుధ రైతాంగం నక్సల్ బరీ లో నుండి విడిపోయిభారత దేశముతో పాటు సిపిఐ లో విలీనం అనంతరం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు ఏర్పాటు చేసుకొని భూమికోసం భుక్తి కోసం ఏర్పాటుచేసిన రైతాంగ సాయుధమే కమ్యూనిస్టు పార్టీ అని మండల కార్యదర్శి ఊట్కూరు రాములు అన్నారు సోమవారం రోజున నల్గొండలో జరిగే బహిరంగ సభకు వేలాది సంఖ్యలో తరలివస్తున్నట్లు మండల కేంద్రం నుండి వందల సంఖ్యలో వెలుచున్నట్లు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఊట్కూర్ రాములు తోపాటు డి హెచ్ పి ఎస్ నాయకులు నిమ్మల మనోహర్ గద్దం లలిత తిరుమల కామెర వెంకట రమణ మోహన్ రెడ్డి కర్రె లక్ష్మణ్ తదితరులు బహిరంగ సభకు తరలి వెళ్ళినట్లు ఈ సందర్భంగా సిపి నాయకులు తెలిపారు.

## ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లాఅదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజావాణిలో ప్రజలు వారి సమస్యలపట్ల చేసుకున్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలనిజిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆదేశించారు.సోమవారం జిల్లాసమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్నలతో కలిసి జిల్లా అదనపుకలెక్టర్ పింకేష్‌కుమార్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈసందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వారివారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం 69దరఖాస్తులను అదనపు కలెక్టర్‌కు అందచేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి సూచనలు చేశారు.ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగంపెంచి, త్వరితగతిన



పూర్తిచేయాలని సూచించారు.ఈ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈనేపథ్యంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాటాడుతూ.. అధికారులందరూ మండలప్రత్యేక అధికారులుగా ఉన్నారని, ఈ మేరకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్లసర్వే 80శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన దరఖాస్తుల సర్వే ప్రక్రియను నిత్యం పర్యవేక్షిస్తూ, సర్వేయర్‌లకు దరఖాస్తులను లక్ష్యాలవారీగా కేటాయించి, వేగవంతంచేసి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఘనపూర్(స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిఆర్‌డిఒ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, వివిధశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వారణాసిలో ధనుశ్రీ నాట్య ప్రదర్శన

*భీమదేవరపల్లి డిసెంబర్ 30 (ప్రభాతవార్త):*

ఉత్తర భారత దేశ వారణాసిలో ధనుశ్రీ నాట్య ప్రదర్శన చేశారు.



భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారావు సంధ్యా రాజు దంపతుల కూతురైన ధనుశ్రీ హనుమకొండ మయూరి నాట్య కళాక్షేత్ర వ్యవస్థాపకులు గుండె అరుణ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయంలో అస్సి ఘాట్ వద్ద వేదికపై నమశ్శివాయ గంగా ప్రవేశ నృత్యా రూపానికి ప్రేక్షకులు మంత్ర ముగ్దులయ్యారని అభినందించారు. ధనుశ్రీ తో పాటు తల్లిదండ్రులను ఘనంగా సత్కరించడం జరిగింది. మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ ప్రజాప్రతినిధులు ధనుశ్రిని తల్లిదండ్రులను అభినందించారు

## బిఆర్ అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచిత వాఖ్యలను ఖండించండి

*నర్సంపేట, డిసెంబర్ 30, (ప్రభాతవార్త*

డా.బిఆర్ అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు గోవన్న అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ, సీపీఐఎంఎల్ మాస్‌లైన్, తదితర పార్టీల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్‌పై చేసిన అనుచిత వాఖ్యలు ఏమాత్రం సరియైనవి కావన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్‌షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్‌ను కించపరిచే, అగౌరవపరిచే వాఖ్యలను చేయడం ఆయన హోదాకు తగదన్నారు. ఇది దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీయటమే, అమిత్‌షా వాఖ్యలపై ఇప్పటికీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పందించకపోవడం విచారకరమననఆరు. ఈ వాఖ్యల పట్ల రాష్ట్రంలో బిజెపి ఎంపిలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు ప్రజలకు



సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 30న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ, సీపీఐఎంఎల్ మాస్‌లైన్, తదితర పార్టీల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ రాష్ట్ర నాయకులు గోవన్న, అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా నాయకులు బోగి పాణి, పివైఎల్ రాష్ట్ర నాయకులు జోగా రణదీర్, దార నరేష్, సిపిఎంఎల్ మాస్‌లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి అద్దూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిడబ్ల్యూఎంసీ సర్వసభ్య సమావేశం ఈ నెల 31కు వాయిదా

**బల్దియా కార్యదర్శి అలివేలు**

*డిసెంబర్ 29, (ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

ఈ నెల 30 వ తేదీ (సోమవారం) ఉదయం11.30 గంటలకు జరగాల్సిన జిడబ్ల్యూఎంసీ సర్వ సభ్య సమావేశం పరిపాలన పరమైన కారణాల వల్ల ఈ నెల 31 తేదీ (మంగళవారం) ఉదయం 11.30 గంటలకు వాయిదా వేసినట్లు బల్దియా కార్యదర్శి అలివేలు నేడోక ప్రకటన లో తెలిపారు.

## జయముఖి ప్రొఫెసర్ అఫ్రిన్‌కి డాక్టరేట్

*చెన్నారావుపేట, డిసెంబర్ 30, (ప్రభాతవార్త*

స్థానిక జయముఖి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్స్ అటానమస్ కాలేజ్, బేసిక్ హ్యూమనిటీస్ అండ్ సైన్సెస్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ అఫ్రీన్ డాక్టరేట్ అందుకున్నారు. సింథసిస్ అండ్ బయాలజికల్ ఇవాల్యుయేషన్ ఆఫ్ నోవెల్ అజిటిడినోస్ పైరిమిడిన్ డై అజాబైసైకో డెరివేటివ్స్ అంశంపై పరిశోధనలు చేపట్టారు. ఈ మేరకు చైతన్య(డీమ్డ్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి తెలిపారు. ప్రొఫెసర్ డా.వి.అమర్నాథ్ పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారన్నారు. కాగా డాక్టరేట్ పొందిన అఫ్రీన్‌ను కళాశాల యాజవ న్యాయం శంకర్‌రెడ్డితో పాటు, వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీని వాస్‌రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.




# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శార**

**ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని సమీక్షించిన కలెక్టర్**

*ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్*

ప్రజావాణిలో పలు సమస్యలపై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి ప్రజల నుండి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై (122) అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించి ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయి స్తూ, ఆయా సమస్యలను మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.నేటి ప్రజావాణి లో రెవెన్యూ శాఖకు సంబంధించి 36, జిల్లా పరిషత్ 18, కలెక్టరేట్ 10, జి డబ్ల్యు ఎం సి 8, డి ఆర్ డి ఓ6, జిల్లా పంచాయతీ అధికారి 8, విద్యాశాఖ 6, లీడ్ బ్యాంక్ మేనేజర్5, వైద్య ఆరోగ్య శాఖ5, పోలీస్ శాఖ4,ఇతర సమస్యలపై 16 దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతి పై సమీక్షించిన కలెక్టర్ ప్రజావాణి అనంతరం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యే క శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్‌లో సర్వేయ ర్లు ప్రభుత్వ మార్గద ర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాల న్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డీఆర్‌ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , జిల్లా అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.



# సీఎం కప్పురాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల సందర్శన

**సందర్శించిన తెలంగాణ కోకో అసోసియేషన్ అధ్యక్షులు**

**తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జంగా రాఘవరెడ్డి**

*డిసెంబర్ 30, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

సోమవారం నుండి వరంగల్ ఓసిటీలో సీఎం కప్పు రాష్ట్ర స్థాయి కోకో పోటీలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోకో అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి. వరంగల్ జిల్లా డి వై ఎస్ ఓ సత్యవాణి పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ లో 33 జిల్లాల పురుషులు మరియు మహిళల జట్లు పాల్గొంటున్నాయి అని వరంగల్ జిల్లా డివైఎస్ ఓ సత్యవాణి గారు తెలిపారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు 33 జిల్లాల బాల బాలికల క్రీడలకు అవసరమయ్యే సదుపాయాలను కల్పించినందుకుగాను వారికి తెలంగాణ స్టేట్ కోకో తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోకో సెక్రటరీ కృష్ణమూర్తి గారు గీసుగొండ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పట్టాభి గారు వరంగల్ జిల్లా కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యామ్ ప్రసాద్ గారు వరంగల్ జిల్లా్లు ఖో ఖో కోచ్ అనిల్ గారు మరియు ఫిజికల్ డైరెక్టర్లు పీఈటీ లు తదితరులు పాల్గొన్నారు..



# బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందే

**వారిది నయవంచన..**

**వీరిది అసమర్థ పాలచారిత్రక వరంగల్ కు బస్టాండ్ ఏది..?**

**కొత్త బస్టాండ్‌కు పనులు మరిచారా..**

**నమ్మిన వారికి నన్నపునేని పంగనామం..**

**కొండా ను నమ్ముకుంటే మోసమే నా?**

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

*ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్*

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని ఇవి మాయల మరాఠీ పార్టీలని గంట రవికుమార్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే.. ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ అసమర్థతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. చారిత్రక నగరమైన వరంగల్‌కు బస్టాండ్ నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకు పడకపోవడంతో వరంగల్ ఆత్మగౌరవ పోరాటం పేరుతో సోమవారం బీజేపీ వరంగల్ బస్టాండ్ ఏర్పాటు ప్రాంతంలో మహా ధర్నా చేపట్టింది. వారు మాట్లాడుతూ రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సర్కారు.. కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రిగా ఉన్నా.. పట్టించుకోకపోవడం ఆమె అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్ నిర్మిస్తామంటూ ఇదిగో.. నమూనా బస్టాండ్ అంటూ మాయమాటలు చెప్పి ఉన్నదానిని కూల్చాడని మండిపడ్డారు. ఆ తర్వాత కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు. కాకతీయుల ఆర్థిక రాజధానిగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వరంగల్‌కు కనీసం బస్టాండ్ లేకపోవడం ఏంటని పర్యాటకులు ముక్కుమీద వేలు వేసుకుంటున్నారని వాపోయారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్, స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్‌ను ప్రగతిదారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు ఒక్కఅడుగు ముందుకు పడకపోయినా ఇక్కడి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలకు ఓట్లు తప్ప వరంగల్ అభివృద్ధిపై కనీస పట్టింపులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల భూముల్ని కబ్జా చేయడంలో.. సెటిల్‌మెంట్ పనుల్లో ఆ పార్టీల నేతలు బీజీబిజీగా ఉన్నారని, ఇక వారికి ప్రజా సమస్యలు ఏం పడతాయంటూ ఆరోపించారు. ఓరుగల్లు సమగ్రాభివృద్ధి, అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీ పాటు పడుతుందన్నారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం ఇక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పాలన.. బీజేపీ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. బీజేపీ అభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి నగరానికి కేటాయించిన నిధులే ఇందుకు నిదర్శనమన్నారు. బీజేపీ పనులు చేపడితే ఎలా ఉంటుందో వరంగల్ రైల్వే స్టేషన్ చూస్తే అర్థమవుతుందన్నారు. వరంగల్‌కు బస్టాండ్ లేక.. సరైన బస్సులు రాక రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పాపం ముమ్మాటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్‌దేనని విమర్శించారు.ఈ మహాధర్నా కార్యక్రమంలో మాజీ మేయర్ టి రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్ , రత్నం సతీష్ షా, గురుమూర్తి శివ, డాక్టర్ వన్నాల వెంకటరమణ, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్ రాణా ప్రతాప్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మరియు జిల్లా పదాధికారులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, డివిజన్/మండల అధ్యక్షులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



# నూతన సంవత్సరం వేళ మట్టెవాడ పోలీసుల సూచనలు

**ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి**

*డిసెంబర్ 30, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*



2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలకు మట్టెవాడ పోలీసులు తగు సూచనలు చేశారు. సబ్ డివిజన్ పరిధిలో అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. అలాగే మోటార్ సైకిల్స్ ర్యాష్ డ్రైవింగ్, ముగ్గురు డ్రైవింగ్ చేసే వారి పై కఠినంగా వ్యవ హరించడం జరుగుతుందని ఎలాంటి చిన్న గొడవలకు దిగిన కఠినంగా యాక్షన్ తీసుకొనడం జరుగుతుంది అని ఇన్స్పెక్టర్ గోపి తెలిపారు. ఎక్కడ కూడా రాత్రుళ్ళు గుమి గూడి బహిరంగ ప్రదేశాల్లో తాగడం నిషే ధ బట్టల బజారు బ్రిడ్జిని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నందున ప్రాణాలు పోయే అవకాశం ఉన్నందున భారిగేట్లు మూసివేయడం జరుగు తుంది అని అన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రతి జంక్షన్ లోనూ పోలీ సు నిఘా బందోబస్తు ఉంటుంది. 18 సంవత్సరాల లోపు మైనర్లు డ్రైవింగ్ పై చాలా కఠినమైన చర్యలు ఉంటాయని ఇన్స్పెక్టర్ గోపి తెలిపారు. ఈ సందర్భంగా ముందస్తుగా ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# కట్టింగ్ షాపు ప్రారంభం ...

*ప్రభాత వార్త ఎల్లంతుర్తి*

మండల కేంద్రంలో సోమవారం రోజున వేణు శ్రీనివాస్ కటింగ్ షాపును సోమవారం రోజున ప్రారంభంలో భాగంగా ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శుభ సందర్భంగా ప్రారంభించినట్లు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు గ్రామ మండల నాయకులు పాల్గొన్నారు అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ స్టాచ్ వద్ద సర్కిల్ ను అభివృద్ధి చేయుటకు చేయుటకు బస్టాండ్ సర్కిల్లో ఉన్నటువంటి టీ షాప్ కటింగ్ షాప్ లో తొలగించి వేరే ప్రాంతానికి తరలించడం బాధాకరమని ప్రభుత్వము కటింగ్ షాపులకు ఫ్రూట్ షాప్



లకు హోటళ్లకు తక్షణమే సహాయ సహకారాలు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో కటింగ్ షాప్ యజమానులు మురారి వేణు (శ్రీ ని వా స్ ) పాల్గొన్నారు....

# ఘనంగా పెన్షనర్ డే వేడుకలు

## - పెన్షనర్ల విశ్రాంతి భవనానికి ప్రతిపాదిస్తా

## - మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య

*జనగామ టౌన్, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

పెన్షనర్స్‌కు కావలసినటువంటి విశ్రాంతి, రిక్రియేషన్ కోసం ఓ భవనానికి రాబోయే సమావేశంలో ప్రతిపాదిస్తానని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య తెలిపారు. సోమవారం జనగామ పట్టణంలోని స్థానిక జూబ్లీ గార్డెన్స్‌లో పెన్షనర్ డే వేడుకలు (టీఎస్ఈఆర్ఇఎ) జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహిఒచిన సమావేశానికి ఎన్.మహేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, జిల్లా ట్రెజరీ అధకారి డి.నరసింహారెడ్డి, ఎస్‌బీఐ డివిజనల్ మేనేజర్ రాజేష్‌చంద్ర హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా సభాధ్యక్షులు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు డిఎస్ నకార చేసిన సేవలు చిరస్మరణీయములు అని కొనియాడారు. కార్యదర్శి పి.హరిబాబు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలసాధనలో తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లా ఖజానా అధికారి డి.నరసింహారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు ఏవి ఉన్నా తక్షణం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రాంతీయ ఎస్బిఐ మేనేజర్ రాజేష్‌చంద్ర మాట్లాడుతూ ఇప్పుడున్నటువంటి బ్యాంకింగ్ వ్యవస్థలో సైబర్‌నేరాల సైబర్ అరెస్టు గురించి వివరించారు. సమావేశంలో రాష్ట్ర బాధ్యులు ఎన్.విష్ణువర్ధన్, జనగామ మండల అధ్యక్ష, కార్యదర్శులు మహబూబ్‌రెడ్డి కె.జగదీశ్వర చారి, లింగాలఘనపురం మండలఅధ్యక్షులు వీరయ్య, జానీమియా, పాలకుర్తి మండలఅధ్యక్షులు సోమయ్య, దీపక్ బచ్చన్నపేట మండలఅధ్యక్ష కార్యదర్శులు వెంకటయ్య, నర్సిరెడ్డి, రఘునాథ్‌పల్లి మండలశాఖ అధ్యక్ష,కార్యదర్శులు శంకరయ్య, సత్యనారాయణ సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు రామన్న, బెజగం బిక్షపతి, పూర్వరాష్ట్ర బాధ్యులు వి.యాదవరెడ్డితోపాటు అధికసంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. సమావేశం అనంతరం 30మంది సీనియర్ పెన్షనర్లకు సన్మానం చేశారు.




# బోనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల విన్నూత్ననిరసన - ర్యాలీ

*జనగామ టౌన్, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు రోజురోజుకు వినూత్న పద్ధతుల్లో తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ పక్కన ఏర్పాటు చేసిన సమ్మెదీక్షా శిబిరంవద్ద విధులు బహిష్కరించి రిలే నిరాహార దీక్షలో కూర్చుని నిరసన తెలియచేస్తూ బోనాలు, బ్యానర్లు చేతపట్టుకుని బతుకమ్మ కుంట నుంచి తిరిగి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు విద్యాశాఖ సమగ్ర శిక్ష అబియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చి నేటివరకు పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచినచన హామీ మేరకు రెగ్యులరైజ్ చేసి పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో నిరవధిక సమ్మెకు వెళ్లుతామని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తాడూరి రమేష్, బైరగోని దయాకర్‌గౌడ్, గోలి రవీందర్‌రెడ్డి, దిలీప్‌కుమార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి.రాణి, అన్నపూర్ణ, రాధికతోపాటు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

*బచ్చన్నపేట, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

ప్రస్తుతం ఉన్న ఈ పోటీప్రపంచంలో విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని మండలవిద్యాశాఖ అధికారి ఐ.వెంకటరెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పొచ్చన్నపేటలో తెలంగాణ సోషల్‌స్టడీస్ ఫోరం బచ్చన్నపేట మండలశాఖ అధ్యక్షులు గట్టు రామచంద్రం ఆధ్వర్యంలో సోషల్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలవిద్యాశాఖ అధికారి ఐ.వెంకటరెడ్డి హాజరయ్యారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతంఉన్న ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో 10జీపీఏ సాధించడానికి ఇలాంటి టాలెంట్ టెస్ట్‌లు దోహదపడతాయన్నారు. బచ్చన్నపేట కాంప్లెక్స్ హెచ్‌ఎం బి.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సాంఘికశాస్త్రంలో విద్యార్థులు మంచి ప్రావీణ్యతను కలిగి ఉంటే భావిభారత పౌరులుగా తీర్చిదిద్దబడి దేశ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమానికి బహుమతులను ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ నరేందర్‌రెడ్డి సహకారంతో అందించారు. ట్రస్టు జనగామ జిల్లా ప్రతినిధి గొట్టె కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు తమవంతుకృషి ఎల్లప్పుడూ ఉంటుందని, విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నతశిఖరాలు అధిరోహించాలని అభిప్రాయపడ్డారు. విజేతలుగా ప్రథమబహుమతి విగ్నేష్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పడమటి కేశవాపూర్, ద్వితీయ బహుమతి భార్గవి, ఆశ్రితలు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పోచన్నపేట కాగా, తృతీయ బహుమతి కృష్ణ తేజ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బచ్చన్నపేట, బి.సుప్రియ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కొన్నే వారు ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయులు డివిఎల్ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు కనకయ్య, ఝాన్సీలక్ష్మి, ప్రభావతి, అశోక్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

*బచ్చన్నపేట, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఎంపార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రధాన చౌరస్తా వరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ర్యాలీనిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వాక్యాలు చేయడం బిజెపి అనుసరిస్తున్న మనువాద విధానానికి నిదర్శనం అన్నారు వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని, కేంద్రమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎంపార్టీ మండలకమిటీ సభ్యులు ఇంజ ఎల్లయ్య, బైరగోని బలరాములు, నాయకులు రామగళ్ల అశోక్, నరసింహస్వామి బత్తుల చంద్రయ్య, కురుదుల సిద్దయ్య, ఇంజ నాగయ్య, మినలాపురం మల్లయ్య, మానేపల్లి నిర్మల, కర్రే మమత, కొమ్ము శిరీష, జంగిటి లక్ష్మీ, పాకాలనవనీత, సుమలత, కస్తూరి కవిత, మోత్కూర్ ఎల్లమ్మ, బూరెల దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.





జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

## - రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి

*రఘునాథపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త:*



సంతోషాలమధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అలాకాకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరి ంచారు. సోమవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ నూతనస ంవత్సర వేడుకలను శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా జరుపుకో వాలన్నారు. వేడుకలపేరుతో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. ప్రజాజీ వనానికి ఆటంకం వాటిల్లకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. డిసెంబర్ 31రాత్రి ఒంటిగంట సమయం దాటి బయటికి వస్తే చర్యలు తప్పవన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులను సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం..

## - దేవాలయ కమిటీచైర్మన్ కూరెళ్లపెద్ద ఉపేందర్‌గుప్తా

*రఘునాథపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నిదానాలకన్నా అన్నప్రసాద వితరణ అనేది మహాపుణ్యం అని శ్రీమహాదేవ స్వామి దేవాలయం కమిటీ చేర్మెన్ కూరెళ్ల ఉపేందర్ రేణుక దంపతులు అన్నారు. సోమవారం అమావాస్య సందర్భంగా మండలకేంద్రంలోని మహాదేవస్వామి ఆలయంలో శివుడికి ప్రత్యేకపూజలు, అర్చన నిర్వహించారు. అనంతరం దుకిరే బుచ్చిరాములు శాంతమ్మ జ్ఞాపకార్థం వారి వ ం న ం వ ం డ ం మ హేం ద ర్ - య ం మ ు నా దంపతులు మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... పేదల ఆకలి తీ ర్చ న ం ద ం క ం దా త ల న వ ా కా ర ం తో



అన్నప్రసాద వితరణ ప్రతీనెలా అమావాస్య రోజున ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు ఈసందర్భంగా కోరారు. అదేవిధంగా ఆలయఅభివృద్ధి కోసం గ్రామంలోని ప్రజలందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయపూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ, అంబటి బాలరాజు, పోకల పోషనాథం, పోకల హరిప్రసాద్ గుప్తా, వినయ్‌కుమార్ గుప్తా, లగిశెట్టి లింగయ్య గుప్తా, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అప్రెంటిషిప్‌కోసం దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

ఇంటర్‌వృత్తి విద్యకోర్సులు అభ్యసించిన విద్యార్థుల నుండి అప్రెంటిషిప్‌కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా ఇంటర్ విద్యాధికారి కె.జితేందర్‌రెడ్డి ఒకప్రకటనలో తెలిపారు. 2022 - 2023, 2024 వరకు విద్యాసంవత్సరంలో పారామెడికల్ కోర్సులు ఎంఎల్‌టి అండ్ ఎంపిహెచ్ డబ్ల్యు కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని తెలిపారు. అర్హులైన వారికి జనగామ ప్రభుత్వాసుపత్రి చంపకిల్స్ ప్రసూతి హాస్పిటల్‌లలో శిక్షణ అందిస్తారన్నారు. అర్హులు ఈనెల 30వ తేదీనుంచి నుండి జనవరి9,2025 సాయంత్రం 5గంటల వరకు జనగామ కలెక్టరేట్‌లోని రెండవ అంతస్తులోగల రూం నెంబర్ 20 డిఐఈఓ కార్యాలయంలో అప్లికేషన్ ఫామ్ తీసుకొని వాటితో ఇంటర్ మెమో, ఎస్ఎస్సి మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్లు జిరాక్స్ జతపరచి అందజేయగలరని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 970 166 2213 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ముదిరాజ్ ముద్దుబిడ్డ కోరబోయిన సుష్మాముదిరాజ్‌కి మెపా ఘన సన్మానం

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన కోరబోయిన కుమారస్వామి- రమ దంపతుల కూతురు సుష్మాముదిరాజ్‌కు ఇటీవల ప్రకటించిన గ్రూప్-4 ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించి ఉద్యోగాన్ని సాధించింది. విషయాన్ని తెలుసుకున్న మెపా జిల్లా కమిటీ,



రాష్ట్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రామవరం గ్రామంలో సన్మానించారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డలు అట్టడుగు స్థాయి నుంచి కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు గ్రామానికి కులస్తులకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి ముదిరాజ్ కుటుంబంలో ఆడపిల్లలను చదివించాలని, సుష్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, మెపా రాష్ట్ర నాయకులు జిల్లా మండల నాయకులు జెట్టబోయిన రాజేందర్ కమలహాసన్, సంకెళ్ల స్వామి, మురళి, రామవరం గ్రామ ముదిరాజ్‌లు జినుకల పెద్ద చంద్రమౌళి, జినుకల చిన్న చంద్రమౌళి, మణిదీప్, స్వామి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరి చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ సోమవారం బాధితులకు అందజేశారు. పట్టణానికి చెందిన 13వ వార్డుకు చెందిన కాసుల లక్ష్మణచారికి రూ.60



వేలు, 19వ వార్డుకు చెందిన కొలువుల రాంబాబుకు రూ.36వేలను అందించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్‌ద నిధులు ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా, నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా పలు వార్డుల్లో జరుగుతున్న పనులను పరిశీలించి పనులలో వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, కొల్లూరి రాజు, వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, పైండ్ల పవన్, వజినపల్లి లక్ష్మయ్య, శ్రీరామోజు రమేష్, కాసుల రాజు, రంగోజు వెంకటేశ్వర్లు, తుమ్మగంటి వీరాచారి, కొలువుల స్వామి, అందె రంజిత్, కాట రాహుల్, కొలువుల రాజు, మండ హరీష్, దిడ్డి రంజిత్, దిడ్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఐ చర్చిలో వృద్ధులకు బట్టల పంపిణి

నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

నల్లబెల్లిలో గల సీఎస్ఐ పరితోమా దేవాలయంలో రెవ.ఈపీ.ప్రసాద్ పాస్ట్రేట్ సెక్రటరీ నాగెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో డా.యన్.సామెల్ వృద్ధులకు



బట్టల పంపిణి కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తోటివారికి సాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, దయ, కరుణ, వాత్సల్యంతో మెలిగి సత్‌ప్రవర్తనతో నడుచుకోవాలన్నారు. సుమారు 75 కుటుంబాలకు బట్టలు పంపిణి చేసి తమ సేవదృక్పథాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో కనకం నవీన్, నాగెల్లి పావని, మనుగొండ భారతి, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని నారక్కపేట గ్రామంలో బిజెపి 80వ బూత్ ప్రధాన కార్యదర్శి చుంచు కుమారస్వామి తండ్రి చుంచు సారయ్య దశదిన కర్మకు బిజెపి కంటెస్టెంట్ అభ్యర్థి డా.కంబంపాటి పుల్లారావు హాజరై శ్రద్ధాంజలి ఘటించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు జిల్లా



ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, సీనియర్ నాయకులు దేవరుప్పుల శేఖర్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి వల్లే రమేష్, మండల సీనియర్ నాయకులు బానోతు శివ, మండల ఉపాధ్యక్షుడు ఓడెల అశోక్, మండల మాజీ కార్యదర్శి కొలిపాక దేవేందర్, 80 తూ అధ్యక్షుడు శనిగరం రాజు, 79వ బూత్ అధ్యక్షులు కన్నెబోయిన మహేందర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన చిలువేరు ఎల్లయ్య(90) ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన నరేష్‌యాదవ్‌లు మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మాజీ ఎంపిటిసి దోని కమలమ్మ, నారాయణరెడ్డి, కందిక సునిల్‌కుమార్, కన్నం ప్రభాకర్, కన్నం శ్రీనివాస్, బొల్లెపల్లి మల్లస్వామి, బొమ్మకంటి రాజు, టేకుల కుమారస్వామి, జంగిలి శ్రీనివాస్, మాదాసి ప్రవీన్, ఆకులపల్లి అజయ్ ఉన్నారు.



## జనవరి 1 నుండి సివిల్‌సప్లై హామాలీ కార్మికుల నిరవదిక సమ్మె

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

సివిల్ సప్లై హామాలీ కార్మికుల నిరవధిక సమ్మె సందర్భంగా నర్సంపేట హామాలీ కార్మికులంతా ఏకమై సోమవారం తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ డీఎం సంధ్యారాణికి, వరంగల్ డీఎం మహేందర్, హనుమకొండ కార్యాలయం ముందు అధికారులు నిరవధిక సమ్మె నోటీసును అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ సివిల్ సప్లై వరంగల్ హన్మకండ జిల్లాలోని ఉన్న వరంగల్ నర్సంపేట వర్ధన్నపేట పరకాల గోదాములలో పనిచేయుచున్న హామాలీ కార్మికులు గతంలో డిసెంబర్ 18న సమ్మె నోటీసు అందించారు. డిసెంబర్ 31 వరకు హామాలీ కార్మికులకు పెంచిన రేట్ల జీవను ఇవ్వాలని డిమాండ్ చేయగా ఇవ్వని పక్షంలో నూతన సంవత్సరం 2025 జనవరి 1వ తేది నుండి నిరవదిక సమ్మె చేస్తామని కమీషనర్‌కి మెమోరాండం ఇచ్చారు. వరంగల్, హనుమకొండ జిల్లాల గోదాములలో పనిచేయుచున్న హామాలీ కార్మికులు నిరవదిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని హక్కులను సాధించాలని కోరారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## జీవితం విలువైనది నాషనం చేసుకోవద్దు

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జీవితం ఎంతో విలువైనదని అలాంటి జీవితాన్ని విద్యార్థులు నాషనం చేసుకోవద్దని ఎస్ఐ రాజేష్‌రెడ్డి అన్నారు. స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, వ్యసనం, సైబర్ నేరాలు, ప్రమాదాలు, అనే అంశంపై విద్యార్థులకు కళాశాల సిబ్బందికి సోమవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్ ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి తప్పా దానిని దుర్వినియోగం చేయవద్దన్నారు. ముఖ్యంగా చెడు వ్యసనాలు, దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అకాడమిక్ డీన్ హమీద్‌పాషా, వివిధ విభాగాల అధిపతులు డా.జోస్‌మెర్రి, డా.గౌతమి, డా.సంధ్యారాణి, డా.జవహర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సందీప్ పాల్గొన్నారు.



## బిజెపిలో పలువురి చేరిక

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని శంకరంతండా గ్రామంలో వివిధ పార్టీల నుండి పలువురు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా నాయకుడు డా.కంబంపాటి పుల్లారావు(ప్రతాప్) పాల్గొని మాట్లాడుతూ నేటి యువత బిజెపి వైపే ఆకర్షితులు అవుతున్నారన్నారు. గతంతో పోల్చుకుంటే బిజెపికి ప్రజాదారణ పెరుగుతుందన్నారు. ఈ క్రమంలో నాయకులు, కార్యకర్తలంతా విభేదాలు వీడి ఐక్యతను చాటుకోవాలన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. కాగా వివిధ పార్టీలకు చెందిన అజ్మీర తారక్‌నాయక్, భూక్య రాజేందర్, అజ్మీర వెంకటేష్, జాటోతు ప్రశాంత్, భూక్య గణేష్, వాంకుడోతు రాజేందర్‌లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ దామెరుప్పుల



శేఖర్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీరామ్ పాల్గొన్నారు.

## ముద్దునూరు గ్రామంలో హక్కులపై అవగాహన సదస్సు

దుగ్గొండి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని ముద్దునూరు గ్రామంలో హక్కులపైన సివిల్‌రైట్స్ డేపై అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో డా.లెక్కల అరుందతి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హక్కుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు విజయ్‌కుమార్, డా.బాలాజీ, ట్రేని ఎస్ఐ రాజేందర్, సూపరిండెంట్ రవికుమార్, ఆర్ఐ రాంబాబు, ఎంపివో శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



భూపాలపల్లి క్రైమ్, డిసెంబర్ 30, ప్రభాతవార్త

గత సంవత్సరంతో పోల్చి చూసుకుంటే జిల్లాలో క్రైం రేటు స్వల్పంగా పెరిగిందని, నేరస్తులకు నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో పూర్తిగా సఫలీకృతం అయ్యామని, జిల్లాలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 2024 సంవత్సరంకు సంబంధించిన వార్షిక క్రైం రిపోర్ట్స్ పై నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎస్పి మాట్లాడారు. 2024 సంవత్సరం లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణ కు తీసుకొన్న ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై మీడియా సమావేశంలో వివరించారు. సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పి అన్నారు. నేరాలను నివారించడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, పౌరుల భద్రత, శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. గత సంవత్సరం డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తో పాటు, 2024 సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరిస్తూ పార్లమెంటు ఎన్నికలు, వీవీఐపీ, ఇతర వివిపిల పర్యటనలు, వివిధ పండుగల సమయంలో కట్టుదిట్టమయిన చర్యలు తీసుకున్నట్టు ఎస్పి తెలిపారు. గత సంవత్సరంలో జిల్లా పరిధిలో 3062 కేసులు నమోదవ్వగా, ఈ సంవత్సరం డిసెంబర్ 27 వరకు 3306 కేసులు నమోదు అయ్యాయని ఎస్పి వివరించారు. వివిధ రకాల నివారణా చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించగలిగామని, ముమ్మరంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ లను గణనీయంగా తగ్గించామని, నేరాలకు పాల్పడకుండా నియంత్రిస్తూ, ప్రజలకు భరోసా కల్పించామని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, భరోసా సెంటర్ల ఏర్పాటు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లపై పాఠశాల, కళాశాలల, మెడికల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, భరోసాను నింపామని ఎస్పి పేర్కొన్నారు. ఇంతేకాక గ్రామాల్లో, పట్టణాల్లో దొంగతనాలు నివారణ కోసం సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరించామని, డ్రగ్స్, గంజాయిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, డీఎస్పీ నారాయణ నాయక్, డీసీఆర్ బి ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

టేకుమట్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట ఎస్సీ కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాఘవ రెడ్డి పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆరేపల్లి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, హాజరై మాట్లాడుతూ. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చెందిన, చట్టపరమైన అంశాలలో, సంస్కృతిక వ్యవహారాలలో వేరువేరున్న నేపథ్యాలు ఉన్న ప్రతినిధులు కలిసి ఈ పౌర హక్కులను రూపొందించారు. ప్రపంచంలో ఉన్న మానవులు అంతా ఒకటి, ప్రతి ఒక్కరికి సహజ సిద్ధమైన గౌరవం, సమానమైన, శాశ్వతమైన హక్కులు ఉన్నాయి. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ ఏ విధమైన వివక్షకు గురికాకుండా జీవించే హక్కు ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గోక పృథ్వీరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, అంగన్వాడీ టీచర్ కొండ్ర నిర్మల, డీలర్ వంగ సరిత, ఆశ వర్కర్ జీడి రజిత, కొండ్ర సారయ్య, కొండ్ర సునీత, కొలుగురి పైడయ్య, కొండ్ర సారయ్య, దుదపాక నరేష్, కొలువురి భాస్కర్, కొండ్ర పవన్, కొండ్ర రీటా, జీడి వంశీ, నరెడ్ల పవన్, గోక మల్లమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది బోనగిరి తిరుపతి, యాట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తులకు ఘన సన్మానం

భూపాలపల్లి, డిసెంబర్30, ప్రభాతవార్త




సింగరేణిలో రెస్క్యూ సర్వీస్ విభాగంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న బత్తుల వెంకటేశ్వర్లును సింగరేణి కోల్మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) నాయకులు ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సిల్వర్ జూబ్లి అవార్డు గ్రహీత బత్తుల వెంకటేశ్వర్లును శాలువా కప్పి మెమొంటో అందజేశారు. గతంలో బత్తుల వెంకటేశ్వర్లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు, బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డును అందుకోగా తాజాగా సింగరేణి రెస్క్యూ సిల్వర్ జూబ్లి అవార్డును అందుకోవటం పట్ల ఐఎన్టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు జోగ బుచ్చయ్య, ఏ రఘుపతిరెడ్డి, సింగరేణి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి, ఐఎన్టియుసి బ్రాంచీ నాయకులు కుదుదల శంకర్, షేక్ హుస్సేన్, ఎండీ అలీం, కొలిపాక నర్సింగరావు, పొనగంటి క్రిష్ణ, చిరుత లక్ష్మీనారాయణ, నరేడ్ల సంపత్, చేరాలు, సమ్మిరెడ్డి, రాజ్‌కుమార్, నవీన్, సాంబయ్య, శ్రీనివాస్, భారత్ శ్రీనివాస్, ఆకుల రవీందర్, శ్రీనివాస్, ఆసరి శ్రీనివాస్, అశోక్, రాంబాబు, మల్లేష్, శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

భూపాలపల్లి, డిసెంబర్30, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కార్మికులకు సోమవారం క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టణంలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో నిర్వహించిన క్వార్టర్స్ కౌన్సిలింగ్‌కు ఎస్ఓటుజిఎం కవీంద్ర, గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ, సివిల్ ఇంజనీర్ రవికుమార్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సెక్యూరిటి ఆఫీసర్ మురళీమోహన్, ఐఎన్టియుసి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి హాజరయ్యారు. భూపాలపల్లి ఏరియాలోని టిటు, ఎండి, బ్యారక్స్, రామప్ప కాలనీలలో గల క్వార్టర్స్ కౌన్సిలింగ్ కోసం 570 మంది ఉద్యోగులను పిలవటం జరిగింది. అందులో 188 మంది క్వార్టర్స్‌ను తమకు నచ్చినవి ఎంపిక చేసుకోగా 382 మంది హాజరు కాలేదు. ఇంకా 166 క్వార్టర్స్ మిగిఇపోయినట్లు అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలిపారు. క్వార్టర్స్ కౌన్సిలింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని వెల్లడించారు.

## వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్**

భూపాలపల్లి, డిసెంబర్30, ప్రభాతవార్త




భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్‌కుమార్ సూచించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎవ్వరూ డీజేలను వినియోగించరాదని, రోడ్లపై రాష్ డ్రైవింగ్ చేయటం, కేకులను కట్ చేయటం వంటివి చేయరాదన్నారు. మద్యం తాగి వాహనాలను నడపరాదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని, మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని జైలుకు పంపుతామని అలాగే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎటువంటి ఈవెంట్‌లకు అనుమతి లేదని, ప్రజలంతా తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని కోరారు. రోడ్లపై ఎటువంటి మారణాయుదాలతో తిరగరాదని, వేడుకల సందర్భంగా గస్తీ తిరిగే పోలీసులకు సహకరించి వారి సూచనలు పాటించాలన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఇతరులకు ఇబ్బంది కల్గించే విధంగా ఉండరాదని, ఎవరైనా నిభంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎటువంటి సమాచారం ఉన్నా డయల్ 100కు ఫోన్ చేయాలని సీఐ నరేష్‌కుమార్ కోరారు.

## ప్రజలు నిర్భయంగా స్టేషన్‌కు రావాలి

**జయశంకర్ భూపాలపల్లి ఎస్పి శ్రీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



పోలీసుల సేవలు పొందేందుకు ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌లకు వెళ్లాలని, ఎలాంటి పైరవీలు లేకుండా పౌర సేవలు అందిస్తామని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ తన కార్యాలయంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వెంటనే సంబంధిత స్టేషన్ సీఐ, ఎస్ఐ లకు ఫోన్‌లో మాట్లాడి బాధితుల సమస్యలు పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఎరుకల సంఘం మండల అధ్యక్షులుగా సారంగం

రేగొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త :



తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం మండల అధ్యక్షులుగా దేవరకొండ సారంగంలో నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం అధ్యక్షులు దుగ్యాల స్వామి మాట్లాడారు. అనంతరం ఎరుకల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేవరకొండ సారంగం ను నియమిస్తున్నట్లు స్వామి పేర్కొన్నారు. అనంతరం సారంగం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఎరుకల కులస్తుల సమస్యల మీద నిరంతరం పోరాడుతున్న నా కష్టాన్ని గుర్తించి నాకు పదవిని అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎరుకల కులస్తులకు అండగా ఉంటూ సమస్యల మీద మరింత ఉద్యమిస్తానని తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి కుమార్, ఉపాధ్యక్షులు నడిగడ్డ శైలజ, జిల్లా అధ్యక్షులు స్వామి, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హరిశ్చంద్రా రెడ్డి సేవలు మరువలేనివి

గణపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త

గణపురం మండలంలో గత 22 సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శిగా, వివిధ హోదాల్లో పనిచేసిన చింతలపూడి హరిశ్చంద్రా రెడ్డి సేవలు మరువలేనివని చెల్పూర్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అన్నారు. సోమవారం పదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చెల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు చెల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, తాజా మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, నాయకులు చెన్నూరి మధుకర్, ముదురుకోళ్ల విద్యాసాగర్ దారకొండ నాగరాజు,కంచర్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అక్రమ కార్యకలాపాలకు చోటులేదు

**-అక్రమ ఆయుధంతో తిరుగుతున్న ముఠా అరెస్ట్**

**-మహబూబాబాద్ ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**




*మహబూబాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాలో అక్రమ కార్యాకాలపాలకు చోటులేదని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ అన్నారు. జిల్లాలో అక్రమ ఆయుధాలతో తిరుగుతున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు ఎస్పి తెలిపారు. సోమవారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడిస్తూ జిల్లాలోని చింతపల్లి గ్రామానికి చెందిన గోపి, రాజస్థాన్‌కు చెందిన ప్రవీణ్, భారతిలు రాజమండ్రి జైలుకు వెళ్లగా అక్కడ వీరికి కేరళకు చెందిన జయరాం తనకు తుపాకి కావాలని అడుగగా చంద్రశేఖర్ అందెం గోపిని అడిగారు. గోపి రాజస్థాన్‌కు చెందిన ప్రవీణ్ భారతికి చెప్పగా అతడు రాజస్థాన్‌కు చెందిన ఇమ్రాన్‌ఖాన్ వద్ద నుండి గోపికి ఒక తుపాకి, రెండు తూటాలు ఇప్పించాడు. తర్వాత చంద్రశేఖర్ తుపాకి వద్దు అనడంతో దానిని విక్రయించడానికి తమ వద్ద ఉన్న కారు నెంబర్:టిజి25టి0335లో తుపాకిని పెట్టుకొని తిరుగుతున్నారు. ఆదివారం సాయంత్రం కేసముద్రం మండలం ఉప్పరపల్లి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక కారును ఆపి చెక్ చేయగా వారి వద్ద నుండి ఒక తుపాకి, రెండు తూటాలతో పాటు నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని అరెస్ట్ చేసి విచారణ చెపట్టగా వారు కేసముద్రంలోని వీరారెడ్డిపల్లిలో కిరాణషాపులో దొంగతనం, నెక్కొండ మండలంలోని రెడ్లవాడ దగ్గర్లోని తండాలో మేకల దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వారి నుండి దొంగలించిన సొత్తు, ఒక తుపాకి, 2తుటాలు, ఒక కారు,ఐదు ఫోన్‌లు రికవరి చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజ్, సిసిఎస్ ఎస్సై తాహెర్‌బాబా, పోలీస్ సిబ్బందిని ఎస్పి అభినందించారు. అరెస్ట్ అయిన వారిలో ఎ1గా అందెం గోపి, ఎ2గా గోసామి ప్రవీణ్ భారతి, ఎ3గా మాధవపెద్ది శ్రీకాంత్‌రెడ్డి, ఎ4గా దొంతగాని సందీప్, ఎ5గా మెరుగు సిద్దార్థలను అరెస్ట్ చేశామన్నారు. కాగా రాజస్థాన్‌కు చెందిన ఎ6 నిందితుడు ఇమ్రాన్‌ఖాన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.





## ప్రజావాణి ధరఖాస్తులను పరిష్కరించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి**

*మహబూబాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త:*



ప్రజావాణి ధరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామానికి చెందిన దేవి తనకు రుణమాఫి వర్తింపజేయాలని ధరఖాస్తు చేసుకున్నారు. రెడ్యాల గ్రామానికి చెందిన సి.హెచ్ లింగం, ఉషాన్‌లు గ్రామ పరిధిలో ఉన్న రైస్‌మిల్లుల వ్యర్థాల వల్ల వ్యవసాయం చేసుకోవడం కష్టంగా ఉందని చర్యలు తీసుకోవాలని ధరఖాస్తు చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 104ధరకాస్తులు రాగా పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారలుకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పీసీఈవో పురుషోత్తం, డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు, డిఈవో రవీందర్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింహస్వామి, డివిహెచ్‌ఓ డాక్టర్ కిరణ్‌కుమార్, డిహెచ్‌ఓ మరియన్న, సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి

*మహబూబాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌ను సోమవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ తక్కెళ్లిపల్లి రవీందర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటి, పార్టీ వ్యవహారాలపై చర్చించారు. ఈ మేరకు ఇటీవల మహబూబాబాద్‌లో నిర్వహించిన మహాధర్నా విజయంతం శ్రమించిన ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నలను ప్రసంశించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. కేటీఆర్‌ను కలసిన వారిలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, మార్నేని రఘు, దౌలగర్ శంకర్, అంబాల శివ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో పెరిగిన సైబర్ నేరాలు

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలో ఈ యెడాది సైబర్ నేరాలు 66శాతానికి పెరిగాయని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ తెలిపారు. సోమవారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన యాన్యువల్ ప్రెస్‌మీట్‌లో భాగంగా వార్షిక నేర నివేదిక పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ఈ యెడాది మొత్తం 26కేసులు నమోదు చేసి 710కిలోల గంజాయి స్వాదీనం చేసుకొని 51మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. 688సైబర్ క్రైమ్ కేసులు నమోదు అయ్యాయని బాధితులకు విజయవంతంగా రూ.5,68,808/- అందజేయడం జరిగిందన్నారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా దొంగలించబడిన 604మొబైల్ ఫోన్‌లను గుర్తించి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ యెడాది లోక్ అదాలత్‌లో 13,137కేసులు పరిష్కరించబడ్డాయన్నారు. జిల్లాలో చాలా వరకు గుడుంబాను నియంత్రించామన్నారు. వరదల సమయంలో పోలీస్ పనితీరు అమోఘం అని కొనియాడారు. జిల్లాలో పోలీసుల పనితీరు బాగా ఉందని ప్రశంసించారు. భవిష్యత్తులో నేరాలను తగ్గించడంలో మరింతగా కృషిచేస్తామన్నారు.

## వీరోజు శంకరయ్య మరణం పార్టీకి తీరని లోటు

*బయ్యారం,డిసెంబర్30,ప్రభాతవార్త:*



మండలం లోని వెంకట్రాంపురం గ్రామ కమిటీ సీనియర్ నాయకులు వీరోజు శంకరయ్య మరణం సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసికి తీరని లోటని రాష్ట్ర సెక్రటరియేట్ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం శంకరయ్య మృతిచెందడంతో విషయం తెలుసుకున్న వారు జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, రామచంద్రు, మురళితో కలసి శంకరయ్య భౌతిక కాయానికి ఎర్రజెండా కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ దోరన్న నాయకత్వంలో సిపిఐ ఎంఎల్ పార్టీలో చేరి సుదీర్ఘకాలం ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. అనేక ఒడిదొడుకులను అధిగమించి గ్రామాభివృద్ధి కోసం ఎనలేని కృషిచేశారన్నారు. తన చివరి శ్వాస వరకు నమ్మిన సిద్ధంతం కోసం పనిచేసిన మహనీయుడని కొనియాడారు. వారి కటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి బిక్షం, తోకల వెంకన్న, వీరభద్రం, సారంగపాణి, రాకేష్, తిరుమలేష్, సాయమ్మ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్లకు బరియల్ గ్రౌండ్ స్థలాన్ని కేటాయించాలి

*బయ్యారం,డిసెంబర్30,ప్రభాతవార్త:*



బయ్యారం మండలానికి చెందిన క్రిస్టియన్ పాస్టర్లు బరియల్ గ్రౌండ్ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌తో కలసి సోమవారం స్థానిక తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయ్యారంలో సుమారు 3వేల మంది క్రైస్తవులు ఉన్నారని క్రైస్తవులు ఎవరైనా చనిపోతే వారి దాహన సంస్కారాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే బరియల్ గ్రౌండ్ కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మధుకర్ రాజు, పాస్టర్‌లు పాండు, నోమేశ్వర్, రవిబాబు, యెహోను, మండల పాస్టర్స్ ఫెలోషిప్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు తరలిన పార్టీ శ్రేణులు

*కురవి,డిసెంబర్30,ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ వందవ సంవత్సరంలోకి అడుగీడుతున్న సందర్భంగా నల్గొండ జిల్లాలో జరిగే బహిరంగ సభకు కురవి మండలం నుండి సిపిఐ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. బహిరంగ సభకు వెళ్లిన వారిలో నల్లు సుధాకర్‌రెడ్డి నాయకత్వం లో నెల్లూరు నాగేశ్వరరావు, కరణం రాజన్న, తురక రమేష్, బుర్ర సమ్మయ్య, రమేష్, వెంకన్న, సారయ్య, కొమురయ్య, రవి, నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేడు సదరం స్లాట్ బుక్ చేసుకోవాలి

*మహబూబాబాద్ టౌన్,డిసెంబర్30,ప్రభాతవార్త:*

జనవరిలో జరిగే సదరం క్యాంపుకు సంబందించి నేడు మధ్యాహ్నం 12గంటలకు జిల్లాలోని అన్ని మీసేవా సెంటర్లలో స్లాట్స్ ప్రారంభమవుతాయని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్‌రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబందిత వారు స్లాట్ బుక్‌చేసుకొని వారికి వచ్చిన తేది రోజున జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరిగే సదరం క్యాంపుకు హాజరుకావాలని తెలిపారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఎస్‌ఎఫ్‌ఐ లక్ష్యం

*కురవి,డిసెంబర్30,ప్రభాతవార్త:*




విద్యార్థుల సమస్యలే ఎస్‌ఎఫ్‌ఐ సంఘం లక్ష్యమని సంఘం జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు అన్నారు. సోమవారం కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్‌ఎఫ్‌ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్‌ఎఫ్‌ఐ అన్నారు. 1970డిసెంబర్ 30న కేరళలోని త్రివేండ్రంలో అధ్యయన పోరాటం అను నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11మంది సభ్యులతో ఏర్పడి నేటికి 55సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు. మతోన్మాద దాడులను తిప్పికొడుతూ శాస్త్రీయ విద్యావిధానంకై నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాదిస్తూ దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్‌ఎఫ్‌ఐ అవతరించిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిదులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనోజ్, వరుణ్, పూజేష్, స్వప్న, అక్షిత, హరిణి, అనూష, సరిత, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే మోస పూరిత హామీలు : బిజేవైఎం

నెల్లికుదురు,డిసెంబర్ 30, (ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అంటేనే అమలుకానీ మోస హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసే పార్టీ అని బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గుగులోతు మధన్‌లాల్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికలప్పుడు అమలు కానీ హామీలను ఇస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ మోసం చేస్తుందన్నారు. వర్షాకాలంలో రైతులకు జమచేయాల్సిన రైతుబంధు డబ్బులను నేటివరకు మంజూరి చేయకుండా మోసం చేస్తుందన్నారు.మహిళలకు ఇస్తానన్నా రూ.25వందలు,విద్యావంతులైన



విద్యార్థులకు అందచేస్తామన్నా ఆర్థిక సహాయం,డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరి చేయకుండా పార్టీలో వర్గపోరుతో ప్రజలను భయాందోళనకు గురిచేయడం నిజాం నియంతృత్వ ప్రభుత్వానికి నిదర్శనమన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయం మ ముందు నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజన తండాలకు బిటిరోడ్లకు శంకుస్థాపనలు చేశారు,రోడ్డు ఎందుకు వేయలేదన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఎన్నికల్లో గెలవడం కోసమే మోసపూరిత వాగ్దానాలను చేసింది తప్ప అమలు చేయడం కోసం కాదని చమత్కరించారు బిజెపి నాయకులు వద్ది భవాణి ప్రసాద్,ఫర్నే ప్రభాకర్‌రెడ్డి,నల్లాని పాపారావులతోపాటు పలువురు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి

నెల్లికుదురు,డిసెంబర్ 30, (ప్రభాతవార్త



సామన్యుల స్వరంగా పనిచేస్తున్న డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ డిమాండ్ చేశారు.డిఎంజెయు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 21 నుండి జనవరి 5వరకు తలపెట్టిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల డిమాండ్లను రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ వివిధ వర్గాలతో సంతకాల సేకరణను నెల్లికుదురు మండలం నుండి ప్రారంభించినట్లు తెలిపారు.కాగ సంతకాల సేకరణకు 9రాజకీయ ప్రజాపక్షాలు మద్దతు తెలిపినట్లు తెలిపారు.

## వామపక్షాల అధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

నెల్లికుదురు,డిసెంబర్ 30, (ప్రభాతవార్త



పార్లమెంట్‌లో అంబేడ్కర్‌ను కించపర్చుతూ మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమీత్‌షా దిష్టిబొమ్మను వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వామపక్షనాయకులు మాట్లాడుతూ...పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబెద్కర్‌ను జపించడం కంటే దువున్నీ జపిస్తే ఏడు జన్మాలను పుణ్యం కలుగుతుందని ఉన్మాదిలా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమీత్‌షాను వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని,తక్షణమే భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు,పెరుమాండ్ల బాబుగౌడ్, న్యూడెమోక్రసీ, చంద్రన్న జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న,జాటోతు బిక్షానాయక్,మాస్‌లైన్ ఈర్ల వెంకన్న,సిపిఎం నాయకులు తోట యాకయ్య,వుల్లయ్య,వెంకన్న,ఎల్లయ్య,ఆకుల సాయిలు,రామ్‌కోటి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం నిలిపివేత

తొర్రూరు,డిసెంబర్ 30, (ప్రభాతవార్త



తొర్రూరు ఏఎంసీ పరిధిలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన వరిధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసినందున సోమవారం నుండి నిలిపివేసినట్లు జిల్లా సహకార సొసైటీ ఆడిటర్ అనంద్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....తొర్రూరు ఏఎంసీ పరిధిలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన 78మంది రైతుల నుండి 10605బస్తాలను కొనుగోలు చేయడంతోపాటు,మిల్లులకు తరలింపుతో రైతులకు ఒక్క కిలోకూడ కట్ కాకుండా మద్దతు ధరతోపాటు బొనస్‌కై,ట్యాబ్ ఎంట్రీ,ట్రక్ చిటీల నమోదు చేయడం జరిగిందన్నారు. ఇటీవల డిసిఎస్ఓ కొనుగోలు కేంద్రానికి వచ్చి పరిశీలించిన అనంతరం ఒక్కసారిగా 8లారీలను పంపివ్వడంతో విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించారని,ఈ సందర్భంగా డిసిఓ,డిసిఎస్ఓ ,డిఎంలతోపాటు కేంద్రం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గని మేనేజర్ తన వైఖరి మార్చుకోవాలి

భూపాలపల్లి, డిసెంబర్30, (ప్రభాతవార్త

గని మేనేజర్ బాధ్యతారాహిత్యం వలన గనిలో పనిచేస్తున్న కార్మికులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారని, అంతే కాకుండా అవమానాలకు గురవుతున్నారని సింగరేణి ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ ప్రేమ్‌సింగ్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03 గని మేనేజర్‌గా పనిచేస్తున్న అధికారి ఆ గనిలో పనిచేస్తున్న కార్మికుల పట్ల అవమానకరరీతిలో వ్యవహరించటం వలన మానసిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతే కాకుండి ఇటీవల క్రిస్మస్ వేడుకలకు హాజరైన ప్రాజెక్టు అధికారిని అవమానపరిచే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. ఇకనైనా సందరు గని మేనేజర్ వైఖరి మార్చుకోవాలని లేని పక్షంలో గని ఆవరణలో ఆందోళన చేపడతామని ప్రేమ్‌సింగ్ హెచ్చరించారు.

## కృషి పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి

గార్ల, డిసెంబర్30 (ప్రభాతవార్త:





సమయాన్ని సద్వినియోగం చేసుకుంటు చక్కటి ప్రణాళిక ప్రకారం కష్టమైన ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఎస్సై షేక్ రియాజ్‌పాష విద్యార్థులకు సూచించారు. పాఠశాల హింది ఉపాధ్యాయులు మహ్మద్ అబ్దుల్ ఖదీర్ కృషితో హైదరాబాద్‌కు చెందిన ముస్లీం మైనార్టి స్వచ్ఛందసంస్థ సహకారంతో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసి అల్పాఆహారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రధానోపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్, ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. మన ఉన్నత భవిష్యత్ కోసం తపించిపోతు మీపై ఆశలు పెట్టుకొని ఒక బాధ్యతాయుతంగా నిత్యం కష్టపడుతున్న మీ తల్లిదండ్రులను ప్రతి విద్యార్థి దృషిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా క్రమశిక్షణతో ఉపాధ్యాయులు అందించే విజ్ఞానం సద్వినియోగం చేసుకుంటు పట్టుదలతో చదివి అత్యుత్తమ మార్కులతో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించి పాఠశాల, ఉపాధ్యాయుల కృషి, గౌరవాన్ని చాటాలని కోరారు. విద్యార్థులకు అల్పాహారం, స్నాక్స్ అందించేందుకు ముందుకు రావడం అభినందనీ యమన్నారు. హైదరాబాద్‌లోని ముస్లీం మైనార్టి సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలోని 20మంది 10వ తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారం(వడ,ఇడ్లీ, పూరి), సాయంత్రం స్నాక్స్ అందించేందుకు సహకరిస్తున్నందుకు, సంస్థ సహకరించేందుకు కృషి చేసిన పాఠశాల హింది ఉపాధ్యాయులు మహ్మద్ అబ్దుల్ ఖదీర్,లకు కృతజ్ఞతలు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్ ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్.సల్మా, వెంకటేశ్వర్లు, సురేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, పి.ఎన్.స్వామి, అశ్వని, మంగయ్య, విద్యార్థినిలు, తదితరులున్నారు.

## పోలీస్ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**సీఐ మల్లేష్.**

చిట్యాల, డిసెంబర్ 30 (ప్రభాతవార్త:

డిసెంబర్ 31 సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ మల్లేష్ కోరారు. పోలీస్ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చిట్యాల సర్కిల్ పరిధిలో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మొగుళ్లపల్లి, రేగొండ, ఘన్ పూర్, మండలాల పరిధిలోని ప్రజలు డిసెంబర్ 31, జనవరి 1న ఏ లాంటి డీజే సౌండ్స్ వాడ రాదని చెప్పాడు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. రోడ్లపై రాష్ డ్రైవింగ్ చేయకూడదని సీఐ హితవు పలికారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని పేర్కొన్నారు. రోడ్లపై మారణాయుధాలతో సంచరిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గస్తీలు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతల విషయంలో ఎటువంటి విగాథం కలిగిన డయల్ నంబర్ 100 కి కాల్ చేయాలని సీఐ తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి

**-నిబంధనలు ఉల్లంఘిస్తే కేసుల నమోదు**

**-బయ్యారం సిఐ రవికుమార్**

బయ్యారం,డిసెంబర్30,(ప్రభాతవార్త:



నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సంతోషమైన వాతావరణంలో జరుపుకోవాలని బయ్యారం సిఐ రవికుమార్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ నేడు అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయడం జరుగుతుందని నిబంధనలు అతిక్రమిస్తే కేసులు తప్పవన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందున్నారు. మైనర్లకు, యువకులకు బైక్‌లు ఇవ్వడం వలన ప్రమాధాలు జరిగే అవకాశం ఉంటుందని తల్లిదండ్రులు వారిపై నిఘా పెట్టాలన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా సంతోషంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని సూచించారు.

## అనుచిత వాక్యలు చేసిన అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

గార్ల, డిసెంబర్30 (ప్రభాతవార్త:



భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వాక్యలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్‌షా దేశప్రజలకు బహిరంగంగా క్షమాపనలు చెప్పాలని వామపక్షపార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ, అలవాల సత్యవతి,లు డిమాండ్ చేశారు. చేసిన అనుచిత వాక్యలను ఖండిస్తు వామపక్ష పార్టిల రాష్ట్రకమిటీ పిలుపు మేరకు సోమవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో మండల వామపక్ష పార్టిల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు దేశానికి దశదిశలు చూపే విధంగా అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ప్రపంచదేశాలు ఆదర్శంగా తీసుకుంటు అత్యంత మేదావిగా గుర్తించి ఆయా దేశాల ప్రధానకార్యాలయాల్లో ఆయన విగ్రహాలను పెడుతు గౌరవిస్తున్నారని, అటువంటి గొప్పనాయకుడిని అగౌరవపరిచే విధంగా మాట్లాడటం దేశానికే అవమానకరమన్నారు. అమిత్‌షాను వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వామపక్షాల నాయకులు కందునూరి ఈశ్వరలింగం, మాన్య, నరసింహారావు, వెంకటరెడ్డి, ఎస్. నాగరాజు, ఐ.శ్రీను, పూర్ణ, శంకర్, మనోహర్, సునిల్, కోటయ్య, తదితరులున్నారు.

# పులి కదలికల పై అడవులను జల్లెడ పడుతన్న అటవీ శాఖ అధికారులు

## ప్రజలు భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదు

*కొత్తగూడ డిసెంబర్ 30 ప్రభాత వార్త*

: గత కొన్ని రోజులుగా ఏజెన్సీ ప్రాంతంలో పులి కదలికలపై కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో కొత్తగూడ రేంజ్ అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి సంచరిస్తున్నటువంటి ప్రాంతాలపై కొత్తగూడ ఎఫ్ఆర్ఓ వజహత్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి పులి కదలికలు ఉన్న ప్రాంతాలపై ట్రాప్ కెమెరాల ఏర్పాటు చేశామన్నారు. వాచ్ టవర్ల మీద నుండి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎఫ్ ఆర్ వో వజాహత్ పేర్కొన్నారు. గత మూడు రోజుల కిందట కొత్తగూడ రేంజ్ పరిధిలోని సాదిరెడ్డిపల్లి ప్రాంతంలోని ముసలిమడుగు వద్ద గుర్తించిన పులి పాదముద్రల ఆధారంగా అటవీశాఖ అధికారులు రేంజ్ పరిధిలోని ఉన్నటువంటి దట్టమైన అటవీ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. ప్రజలు ఎవరు కూడా పులి కదలికలపై భయభ్రాంతులకు గురి చెందవలసిన అవసరం లేదని, ప్రస్తుతం సోమవారం జరిగినటువంటి క్షేత్రస్థాయి పర్యటనలో పులి ఆనవాళ్లు ఏమి గుర్తించలేదని, ప్రజలు తమ వ్యవసాయ పనులు సాయంత్రం ఐదు గంటల లోపు ముగించుకొని తమ ఇండ్లలో ఉండేటట్టు చూసుకోవా లని, పులికి ఎటువంటి హాని కలిగి ంచకుండా, పులి పాసింగ్ అవ్వ డానికి ప్రజలందరూ సహకరించా లని, పులి కదలికలకు కు సం బంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే అటవీశాఖ అధి కారులకు సమాచారాన్ని చేరవేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. సాధారణంగా పులి ఈ చలికాలంలో మేటింగ్ సీజన్ కాబట్టి గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇలా గత నాలుగు సంవత్సరాల నుండి పులి కదలికలు ఉన్నాయని, ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ఆయన వెంట డిఆర్ఓ కరుణ, చైతన్య, సెక్షన్ ఆఫీసర్లు రాజేష్, పద్మారావు, బీట్ ఆఫీసర్లు వేణు, సతీష్, ఏనిమల్ ట్రాకర్ సిబ్బంది వున్నారు.



# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే భర్త చేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

*కొత్తగూడ డిసెంబర్ 30 ప్రభాతవార్త :*


డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనూషిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి, భారత పౌరులకు వెంటనే క్షమాపణ చెప్పాలని సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి, ఇడంపాక శ్రీశైలం పార్టీ జిల్లా నాయకులు, బూర్కా వెంకటయ్యలుమాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ హోం శాఖ మంత్రి అమిత్ షాన్ వెంటనే భర్త రఫ్ చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సి న అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ ను కించపరిచే, అగౌరవపరిచే వ్యాఖ్యలు చేయడం ఆయన హోదాకు తగదని ఇది దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలపై ఇప్పటికీ ప్రధానమంత్రి మోడీ స్పందించకపోవడం విచారకరం అని వారు అన్నారు. దేశంలో మతోన్మాద ఫాసిస్టు విధానాలను ప్రజలపై రుద్దుతూ దేశంలో మత ఘర్షలకు రెచ్చగొట్టుతూ హిందూ మతం వాదాన్ని దేశంలో ప్రచారం చేస్తూ దేశ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న బిజెపి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ఆసన్నమైనదని వారు అన్నారు. రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు పసునూరి రాజమల్లు, సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ కొత్తగూడ మాజీ జడ్పిటిసి సువర్ణపాక పుల్లక్క, రామ్ సింగ్, తోలం నిర్మల, మండల అధ్యక్షులు ఈసం రామస్వామి, సువర్ణపాక నరసయ్య (బాబీ), సుధాకర్, గట్టి సాంబయ్య, మేడ నరసయ్య, పాల్గొన్నారు



# సిఎం ముందుకు గోల్డ్ మెడలిస్ట్ భాగ్య మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యేలు

*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

ఇటీవల అంతర్జాతీయ సిట్టింగ్ పారా త్రోబాల్‌లో భారతదేశం పక్షాన ఆడి బంగార పతకం సాధించిన గూడూరుకు చెందిన దివ్యాంగ క్రీడాకారిణి దయ్యాల భాగ్యకు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసే అవకాశం లభించింది. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యలు ఇందుకు భాగ్యకు సహకరించారు. పారా త్రోబాల్‌లో బంగారు పతకం సాధించిన విషయం తెలుసుకున్న సిఎం క్రీడాకారిణి భాగ్యను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి కూడా ప్రభుత్వ పరంగా గుర్తింపులేని భాగ్య పరిస్థితిని ఈనెల 23న గూడూరులో కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆ సంఘం నాయకుడొకరు సభ ధృష్టికి తెచ్చారు. ఆ సభలో పాల్గొన్న ఈ ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు ఆరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, ప్రొఫెసర్ కంచ అయిలయ్యలు వెంటనే స్పందించిన విషయం తెలిసిందే. వారం రోజుల్లో భాగ్యను సిఎం వద్దకు తీసుకువెళతామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేలు తమ మాట నిలబెట్టుకున్నారు. మాట ఇచ్చిన ప్రకారం వారం రోజుల లోపే భాగ్యను హైదారాబాద్‌కు పిలిపించి సోమవారం సిఎంతో కలిపించి మాట్లాడించారు. పారా త్రోబాల్ క్రీడకు సంబంధించి ప్రభుత్వ పరంగా అందించే అవకాశమున్న అన్ని రకాల లబ్ధిని భాగ్యకు కలిగించేందుకు చర్యలు తీసుకుంటామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మురళీనాయక్ 'ప్రభాతవార్త' కు తెలిపారు. ఇదిలా ఉండగా సోమవారం హైదరాబాద్‌లో సిఎంను కలిసిన సందర్భంగా తానొక వినతిపత్రం కూడా అందజేసినట్లు క్రీడాకారిణి భాగ్య తెలిపారు. క్రీడల కోటాలో తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని, ఇల్లు మంజూరు చేయించాలని, నగదు పారితోషికం అందజేయాలని తన వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆమె తెలిపారు. కంబోడియాలో జరిగిన అంతరాష్ట్రీయ పారాత్రోబాల్‌లో బంగారు పతకం సాధించినందుకు సిఎం తనను అభినందించినట్లు భాగ్య తెలిపారు. ప్రభుత్వ పరంగా తాను ఆశించిన సహాయ సహకారాలు అందుతాయన్న ఆశాభావంతో ఉన్నట్లు తెలిపారు. సిఎం వద్దకు తనను తీసుకువెళ్లి మాట్లాడించిన ఎమ్మెల్యేలకు భాగ్య కృతజ్ఞతలు తెలిపారు.



# అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎన్డీ నిరసన

*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ పట్ల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఖండించారు. ఈమేరకు గూడూరు బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేసారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి రాజ్యాంగ నిర్మాతనే అగౌరవ పరచే విధంగా మాట్లాడడం గర్హనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు ఇడంపాక శ్రీశైలం, గజ్జి లింగన్న, పెనక భరత్, కొట్టెం అచ్చున్న, కొటెం వజ్జయ్య, కాడబోయిన నర్సయ్య, అడ్డూరి వెంకన్న పాల్గొన్నారు.






# తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

*కొత్తగూడ డిసెంబర్ 30 ప్రభాత వార్త :*




మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు సోమవారం రోజున మండల సోషల్ టీచర్స్ ఫోరమ్ వారు సోషల్ టాలెంట్ టెస్ట్ ను మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీ పరీక్షలలో సులువుగా నెగ్గాలంటే వివిధ సామాజికాంశాలతో కూడిన సాంఘీక శాస్త్రంను చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో పోగుళ్లపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ్, అశోక్ లు జిల్లా స్థాయి టాలెంట్ పోటీలకు ఎంపికైనట్లు సోషల్ టీచర్స్ నిర్వాహకులు మర్రి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ రేగా పాపారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండల కవి,రచయిత ఈసం అమర్ నాథ్ కి సన్మానం

*కొత్తగూడ డిసెంబర్ 30 ప్రభాతవార్త :*



2024 డిసెంబర్ 28,29 తేదిలలో విజయవాడ కె.బి. యన్. కళాశాల కొత్తపేట ఆవరణలో కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో కొత్తగూడ మండలం ముస్మి గ్రామానికి చెందిన కవి, రచయిత ఈసం అమర్ నాథ్ కు ప్రతినిధిగా పాల్గొనే అవకాశం కల్పించడం జరిగింది. అలాగే యువకలాల సమ్మేళనం, వివిధ కవితా ప్రక్రియలలో పాల్గొని ప్రతిభ కనబరిచినందుకు ప్రముఖ సినీ గేయ రచయితలు భువనచంద్ర, కోసరాజు చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డా. జి.వి పూర్ణచందు, లేనిన్ శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొనడం జరిగిందని తెలిపారు.

# క్యాలండర్ ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్

*కేసముద్రం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



కేసముద్రంలోని జైకిసాన్ రైతు పరస్పర సహకార సంఘం వారి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వ్యవసాయంపై ఆధారపడి ఉన్న అనేకమంది రైతులు కలిసి కొన్ని సంఘాలుగా ఏర్పాటు చేసుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ద్వారా అందిస్తున్న సేవలను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు సంఘాల నాయకులు, ట్రేడర్లు సమన్వయంతో పని చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు చైర్మన్ సంజీవరెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు సంకేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మూల భూలోకరెడ్డి, కార్యదర్శి గండి శ్రీనివాస్‌తో పాటు సంఘ ప్రతినిధులు వంగాల కొమ్మాలరెడ్డి, మార్తినేని పాపారావు, కొమ్మాల జహిందర్‌రెడ్డి, ఆకుల సుధాకర్, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, భిక్షం, అమరేందర్‌రెడ్డి, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# నియోజకవర్గ తుది ఓటరు జాబితా ప్రచురణ

**మొదటి పేజి తురువాయి..**

ఈ జాబితాను రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండలపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాలయాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్‌స్టేషన్ల వద్ద పరిశీలన కోసం అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. జిల్లాలో నమోదైన ఉపాధ్యాయులు తమ వివరాలను సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**- మండలాల వారీగా ఓటర్ల వివరాలు..:**



జిల్లాలోని 12మండలాల వారీగా 12పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 921ఓటర్లున్నారు. ఇందులో భాగంగా పురుష ఓటర్లు 556, స్త్రీలు 365మంది ఉన్నారు. జనగామ నియోజకవర్గ పరిధిలో పురుషఓటర్లు 284, మహిళా ఓటర్లు 193గా మొత్తం 477 మంది ఓటర్లున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో పురుషఓటర్లు 38, మహిళా ఓటర్లు 34తో మొత్తం 72 మంది ఉండగా, దేవరుప్పుల మండలంలో పురుషఓటర్లు 30, మహిళా ఓటర్లు 15కాగా మొత్తం 45 మంది ఉన్నారు. కొడకండ్ల మండలపరిధిలో పురుష ఓటర్లు 19, మహిళాఓటర్లు 12తో మొత్తం 31 మంది ఓటర్లున్నారు. తరిగొప్పుల మండలంలో పురుషఓటర్లు 8, మహిళలు 8గా మొత్తం 16మంది ఓటర్లు ఉన్నారు. అలాగే జాఫర్గడ్ మండలపరిధిలో పురుషఓటర్లు 10, మహిళా ఓటర్లు 14తో మొత్తం 24మంది ఓటర్లుఉన్నారు. బచ్చన్నపేట మండలంలో పురుషఓటర్లు 38, మహిళలు 28కాగా మొత్తం 66మంది ఓటర్లున్నారు. ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గపరిధిలో పురుషఓటర్లు 44, మహిళా ఓటర్లు 21తో మొత్తం 65మంది ఓటర్లు ఉన్నారు. అదేవిధంగా నర్మేట మండలంలో పురుషఓటర్లు 20, మహిళ ఓటర్లు7 కాగా మొత్తం 27మంది ఓటర్లు ఉన్నారు. అదేవిధంగా రఘునాథపల్లి మండలపరిధిలో పురుషఓటర్లు 25, మహిళా ఓటర్లు 15తో మొత్తం 40మంది ఓటర్లున్నారు. లింగాలఘనపురం మండలంలో పురుషఓటర్లు 29, మహిళ ఓటర్లు14 కాగా మొత్తం 43మంది ఓటర్లు ఉన్నారు. చిల్పూర్ మండల పరిధిలో పురుషఓటర్లు 11, మహిళా ఓటర్లు 4తో మొత్తం 15మంది ఓటర్లు ఉన్నారు.

# యాస్పిరేషన్ పారా మీటర్ల నమోదులో జాగ్రత్తలు పాటించాలి

**మొదటి పేజి తురువాయి..**

ఈ సమావేశంలో ప్రభరి అధికారి మాట్లాడుతూ..నీతి ఆయోగ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాను యాస్పిరేషన్ జిల్లాగా ప్రకటించినట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పారా మీటర్ల నమోదులో వ్యత్యాసం రాకుండా పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. పారామీటర్ల నమోదు ప్రాముఖ్యతను వివరించారు. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి డేటా ఖచ్చితత్వం అవసరమని, అందుకు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వారి విభాగాలకు సంబంధించి జరుగుతున్న కార్యక్రమాలు, సమస్యలపై ప్రస్తావించారు. అదేవిధంగా, నీతి ఆయోగ్ నుండి అందే మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష ద్వారా జిల్లాలో వివిధ రంగాల్లో అభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతలను గుర్తించి, వాటి అమలుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగుపై రైతులకు అవగహన కల్పించాలని సూచించారు. భూ సార పరీక్షలు నిర్వహించి భూమికి అనుగుణంగా పంటల సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల్లో క్రమం తప్పక బరువు చూస్తూ పిల్లల ఆరోగ్య



పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. తీవ్ర, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల్లో గర్భిణీలు ఆరోగ్య పరిరక్షణకు గ్రూప్ డిస్కస్ ను పెట్టాలని సూచించారు. గృహ సందర్శన ద్వారా నిరంతరం గర్భిణీల ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు అందించాలని తెలిపారు. నూరు శాతం అన్ని గ్రామ పంచాయతీల్లో అంతర్జాల సేవలను అందుబాటులోకి తేవాలని సూచించారు. 5 కిమి పరిధిలో బ్యాంక్ సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గణపురం మండలం లోని చెల్పూర్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించారు. మిల్లెట్స్ తయారి విధానాన్ని పరిశీలించారు. మహిళా స్వయం సహాయక సంగ సభ్యులతో యూనిట్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంత ఖర్చు వస్తుంది, అలాగే లాభం ఎంత వస్తుందని అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్స్ తో చేసిన ఆహారాన్ని తిని చాలా చాలా బావుందని అభినందించి మిల్లెట్స్ పాకెట్స్ కొనుగోలు చేశారు. వ్యాపారాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిఆర్డీఏ కు సూచించారు. అనంతరం గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. నిర్వహణ బావుందని వైద్యాధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, జిల్లా వైద్యాదికారి డా మధుసూదన్, డిఆర్డీఓ నరేష్, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి చిన్నయ్య, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పశు సంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంధుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

ప్రభాతవార్త సుబేదారి:

హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ గారి క్యాంపు కార్యాలయంలో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల విద్యార్థులు రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు ఆవిష్కరించారు. అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలి లిపిలో క్యాలెండర్ రూపొందించిన అంధ విద్యార్థులను ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... అంధ విద్యార్థులు సాధారణ



విద్యార్థులకు ఏ మాత్రం తీసీపోకుండా అన్ని రంగాల్లో వారి ప్రతిభను కనపరుస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను పోత్సహించారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదినోత్సవం సందర్భంగా జనవరి 4వతేదీన లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల స్థాపకుడు దివంగత శ్రీ నలివేల కుమారస్వామి గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని పాఠశాల నిర్వహకులు, విద్యార్థులు ఎంపీ డా.కడియం కావ్య గారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నలివెల కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

**మొదటి పేజి తురువాయి..**



సోమవారం ఎస్పి మాట్లాడుతూ అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవని, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, సెక్షన్ 144సిఆర్‌పిసి అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఐదుగురు అంతకన్నా ఎక్కువ గుమిగూడడం నిషేదం అన్నారు. ఆరుబయట డిజెలు, ఎక్కువ శబ్దం వచ్చే సౌండ్ సిస్టం వినియోగించొద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని క్షేత్రస్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి కేకలు వేస్తూ వాహనాలపై తిరుగరాదన్నారు. అధిక మత్తు వల్ల విచక్షణ కోల్పోయి దుర్మార్గపు పనులు చేసే అవకాశం ఉందని ప్రమాధాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హెచ్చరించారు.

# అయోడిన్ లోపంపై అవగాహన సదస్సు

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్30,ప్రభాతవార్త:



ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఐటిసి వారి సహకారంతో సోమవారం జిల్లా బాలికల హైస్కూల్లో అయోడిన్ డిఫైసెన్సీ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి మురళిదర్ మాట్లాడుతూ అయోడిన్ లోపం అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందన్నారు. అరోగ్య సంరక్షణపై బాలికలకు అవగాహన కల్పించారు. అయోడిన్ లోపం వల్ల కలిగే అంశాలపై స్లైడ్స్ వారిగా పోషక ఆహార పదార్థాల గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థినిలకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్, ఎంఈవో వెంకటేశ్వర, ఇంచార్జ్ హెచ్.ఎం గీజ, న్యూట్రిషన్ డాక్టర్ మౌనిక, ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్, ఒఆర్‌డబ్ల్యూ జలగం కవిత, క్రాంతి, సునిత, సరస్వతి, మంగిలాల్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# జిల్లా నుంచి ఎగుమతి చేసే ఉత్పత్తులను ఎక్కువ చేయటానికి అన్ని వసతులు కల్పిస్తాం

**కలెక్టర్ ప్రావీణ్య**

ప్రభాతవార్త సుబేదారి:



సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఎగుమతి చేసే ఉత్పత్తుల యొక్క పరిమాణాన్ని అయా ఎగుమతులు అసోసియేషన్ ద్వారా సేకరించి తెలియజేయాలని, సంబంధిత ఉప సంఘాలలో చర్చించి నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా జిల్లా నుంచి బియ్యం, గ్రానైట్,మిరపకాయలు,టెక్స్టైల్ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయని అన్నారు. ఎగుమతి దారుల సమస్యలను తెలియజేయాల్సిందిగా సూచించారు. ఎగుమతి చేయుటకు ఇంకనూ వీలున్న ఉత్పత్తుల వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. ప్రతి, మిర్చి,ధాన్యము పండించే రైతులకు అవగాహన కల్పించి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు ప్రోత్సహించవలసిందిగా సూచించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఉపసంచాలకులు డి జి ఎఫ్ టి శైలజ హైదరాబాద్ నుంచి వర్చువల్గా ,ఎల్ డి యం శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రధర్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం కెరీర్‌గైడెన్స్ మేటివేషన్ క్లాస్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైకలాజిస్టు వెలంగని కెరీర్‌గైడ్ నిపుణులు రవి, ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు పిన్నింటి బాలాజీరావులు పలు అంశాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షల వేల బయాన్ని వీడాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళితే విజయం సాధిస్తారన్నారు. అంతేగాక





పాఠశాల స్థాయి నుండి భవిష్యత్‌పై ప్రణాళిక వేసుకోవాలన్నారు. నేటి శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతో మంది ప్రతిభావంతులు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఫౌండేషన్ తమవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడు ఇస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి పాఠశాల హెచ్‌ఎం ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, సీహెచ్‌మాధవి, కే.మాధవి, సతీష్‌కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలంది ంచాలన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సీహెచ్‌వో సలోమి, పిహెచ్‌ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఎల్‌టి స్వప్న, ఏఎన్‌ఎం రజిత, ఆశాలు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన మెపాను భలోపేతం చేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన మెపాను బలోపేతం చేసే విధంగా చేయి చేయి కలిపి నిరంతరం శ్రమించాలని మెపా ముదిరాజ్ ఎంప్లయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మెపా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా శ్రమించాలన్నారు. అనంతరం దుగ్గొండి మండల ఉపాధ్యక్షుడిగా సంకెళ్ల స్వామి ముదిరాజ్‌ను ప్రచార కార్యదర్శిగా నీరటి మురళిముదిరాజ్, నీరటి రాజ్‌మాదిరాజ్‌లకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెపా మండల ప్రధాన కార్యదర్శి జెట్టబోయిన రాజేందర్ ముదిరాజ్, మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, రాష్ట్ర నాయకులు, బూసాని రమేష్, దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శి జెటబోయిన రాజేందర్, పెండ్యాల కమలాకర్, ఒరుగంటి కుమారస్వామి, జెటబోయిన రాజు, ఒరుగంటి నవీన్‌ముదిరాజ్‌లు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి



అన్నారు. సోమవారం ముద్దునూరు, మైసంపల్లి, స్వామిరావుపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో సమాచారం సేకరించాలన్నారు. వన నర్సరీలో అన్ని రకాల మొక్కలను పెంచాలన్నారు. బ్యాగులో ఎన్ని గింజలను నాటుతున్నారో తెలుసుకున్నారు. అంగన్‌వాడి కేంద్రంలో పిల్లల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## పెయింటర్స్ నూతన మండల కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, డిసెంబరు30 ప్రభాతవార్త :

పెయింటర్స్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పెయింటర్స్ మండల కమిటి సమావేశమై నూతన





కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడుగా జెరిపోతుల మల్లేశం, ఉపాధ్యక్షుడుగా కడపరాజు, ప్రధానకార్యదర్శి కొలుగూరి నర్సింగరావు, బుక్ కిపిర్ జంగిటి నవీన్, క్యాషియర్ మ్యానపల్లి భాస్కర్, కార్యవర్గ సభ్యులుగా జేరిపోతుల అంజయ్య, బెజగం మహేష్, జేరిపోతులమధు, చిలుక ప్రవీన్, గాదేపాక దినేష్, గంధమల్ల మనోహర్, బావండ్లపల్లి ప్రశాంత్, జేరిపోతుల రమేష్, ఎండి పాషా, సోమరపు బిక్షపతి, బొట్టుకుమార్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెయింటర్స్ మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి

రఘునాథపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త :

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం మండలకార్యదర్శి గంగా పురం మహేందర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అనుచితగా మాట్లాడిన బిజెపి జాతీయ నాయకులు అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పిలుపుమేరకు సోమవారం రఘునాథ పల్లి మండ లంలో అంబెడ్కర్‌విగ్రహం ముందు నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతనే అవమానించేలా వ్యాఖ్యలు చేయడం బిజెపి అనుసరిస్తున్న మనువాద విధానానికి నిదర్శనం అన్నారు. వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరప్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎంమండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు, మైలారం వెంకటేశ్వర్లు, కడారిఐలయ్య, పొదల లవకుమార్, కడారి సుజాత, కడారి అంజనేయులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -డిప్యూటి తహసీల్దార్ పల్లకొండ రవి

నెక్కొండ, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి తహసీల్దార్ పల్లకొండ రవి అన్నారు. సోమవారం నెక్కొండ మండలం సీతారాంపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం ఎస్‌వో శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా డిప్యూటి తహసీల్దార్ పల్లకొండ రవి హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అంబేద్కర్ కలలు కన్న సమాజాన్ని నిర్మాణం చేయాలని, అంటరానితనం రూపుమాపి సమానత్వం కొరకు సామాజిక చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకే అందరు సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధిలో ముందుండాలని అన్నారు. ప్రజల వద్ద నుండి వచ్చిన వినతులను స్వీకరించి తగిన పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం పౌరహక్కుల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మీటింగ్ వద్ద సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ సభ్యులు మాంకాల యాదగిరి, సీసీ శారద, పంచాయతీ సెక్రటరీ రాజ్‌కుమార్, అంగన్వాడీ టీచర్, బుజ్జమ్మ, ఆశా వర్కర్ మమత, సీఈ అసిస్టెంట్ రాజేష్, సీఏ షాహీదాబేగం, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల మహాధర్నా

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 30 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ తమను రెగ్యులరైజ్ చేయాలని హైదరాబాదులోని ఉన్నత విద్యామండలి వద్ద సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈమహాధర్నాలో పాల్గొన్న అధ్యాపకులు, వర్సిటీల్లో గత 20సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గతప్రభుత్వాలు జూనియర్, డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులను రెగ్యులర్ చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రస్తుతం యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులకు కూడా రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఇతర రాష్ట్రాలలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేసిన విధంగానే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలని వర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు కోరుకుంటున్నారు. రెగ్యులరైజేషన్ ప్రక్రియ ఆలస్యమైతే, బేసిక్ పే, డీఏ హెచ్ఆర్ఏ , ప్రతిసంవత్సరం మూడుశాతం వేతన ఇన్‌క్రిమెంట్ ఇవ్వాలని



కోరారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నియామకాలు చేపట్టే ప్రక్రియలో ఉన్న నేపథ్యంలో, గత రెండు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న అధ్యాపకులకు సరైనన్యాయం చేయాలని ఉన్నత విద్యామండలి రాష్ట్రంలోని అధ్యాపకులు అందరూ మహాధర్నాలో పాల్గొన్నారు. ఈ మహా ధర్నాలో కాకతీయ విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ కనకయ్య, డాక్టర్ రాజేష్, డాక్టర్ సత్యజాల, రాజేశ్వరి, డాక్టర్‌శ్రీదేవి, వెంకటేష్, డాక్టర్ గోపి డాక్టర్ స్వామి, సునీత, డాక్టర్ సతీష్, డాక్టర్ విజయ్, సిద్ధార్థతోపాటు దాదాపు 80మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## పీజీకళాశాల అధ్యాపకులు డాక్టర్ నవీన్‌కు అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 30 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయ పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) కళాశాల సుబేదారి అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ ఓడపెల్లి నవీన్‌కు అరుదైన అవకాశం లభించింది. ఈనెల 27,28,29 తేదిలల్లో హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్ర యూనివర్సిటీలో జరిగిన ప్రతిష్టాత్మక ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 107వ అన్యువల్ కాన్ఫరెన్స్‌లో తెలంగాణలో ఆహార భద్రతప్రజా పంపిణీ వ్యవస్థపై సందేహాస్పద పరిశీలన-అనుభావిక అధ్యయనం అనే అంశంలో పత్రసమర్పణ చేశారు. డాక్టర్ ఓడపెల్లి నవీన్‌ను కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు

## సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

### -నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### -వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా

**పర్వతగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునేందుకు పలు సూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీటీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మురంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి ఉంటుందని ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవడంతో పాటు వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని, అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్ల వారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, ప్రధానంగా ఈ వేడుకల



వేళ యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధిం చబడ తుందని, అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్లే వారికి ఇబ్బందికి గురిచేసే సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ట్రైసిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ముమ్మురంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని, పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన ఉల్లంఘించినట్లు ప్రజల దృష్టికి వస్తే డయల్ 100 నెంబర్‌కు సమాచారం అందించడం ద్వారా కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రజలకు సూచించారు.

## హాస్టల్ విద్యార్థులు మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి రక్షణ పొందాలి

**మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 30**




హాస్టల్లలో విద్యార్థులు దోమలతో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి రక్షణ పొందాలని ,వ్యాధులు సోకితే వెంటనే వైద్యశాలలకు వెళ్ళి మెరుగైన చికిత్స పొందాలని వైద్యాధికారి డాక్టర్ విజయ్ తెలిపారు ఆయన సోమవారం కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాలతో మండల పరిధిలోని ఎస్సీ బాలుర వసతి గృహములో, మహాత్మ జ్యోతి పూలే బిసి బాలికల వసతి గృహము లో వైద్య శిబిరాలు నిర్వహించామని, తెలిపారు బాలికల గురుకుల వసతి గృహలలో 32మందికి, బాలుర వసతి గృహనందు నలుగురికి చిరు వ్యాధులైన సర్ది, దగ్గు, అలర్జీ,తలనొప్పి, వంటి చిన్న వ్యాధులకు చికిత్స చేసి, మందులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివాని, ఎం.ఎల్. హెచ్ పి పార్వతమ్మ, హెచ్ ఈ ఓ నరసింహ, ప్రిన్సిపల్ జ్యోతి, వార్డెన్ ఆనంద్,ఆరోగ్య కార్యకర్తలు ధనమ్మ యాకయ్య, ఆశా కార్యకర్తలు మహాలక్ష్మి ఐలమ్మ, వసతి గృహాల సిబ్బంది పాల్గొన్నారు. వసతి గృహాల పరిసరాలను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడే విద్యార్థి సంఘం ఎస్ ఎఫ్ ఐ

**ఆలేరు డిసెంబర్ 30 ప్రభాతవార్త**

నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడే దే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాపుల నరేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్య సోషలిజం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని , స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ అన్నారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి బొనగిరి గణేష్, మాజీ



మండల అధ్యక్షులు మాదాని నవీన్ ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కంతి విక్రమ్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్,సిద్ధార్థ,కళాశాల విద్యార్థులు ప్రియాంక,సింధు,ప్రవలిక,సంకీర్తన,వెంకటేష్,రవి భానుప్రసాద్ పాల్గొన్నారు

## సోషల్‌స్టడీస్ టాలెంట్ టెస్టు

**గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో మండలస్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈమేరకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టెస్టులో మండలంలోని పొనుగోడు హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని బి సావిత్రి ప్రథమ, గూడూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి డి దేవేందర్ ద్వితీయ, మర్రిమిట్ట జ్యోతీబాపూలే గురుకులం బాలిక జి దివ్య తృతీయ బహుమతులు సాధించారు. కాగా వీరు ముగ్గురు జనవరి 4న మహబూబాబాద్‌లో జరిగే జిల్లాస్థాయి టాలెంట్ టెస్టులో పాల్గొంటారని ఎమ్మీవో రవికుమార్ తెలిపారు. మండలస్థాయి విజేతలను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం సదాశివ, సోషల్ ఫోరం కన్వీనర్ జి చంద్రమౌళి, ఉపాధ్యాయులు చందా, ఉమారాణి, సులోచన, రవి, అశోక్ పాల్గొన్నారు.



## నెరవేరనున్న నారాయణపురం రైతుల ఆకాంక్ష

**కేసముద్రం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా మండలంలోని నారాయణపురం రైతుల చిరకాలవాంఛ నెరవేరనుంది. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ ప్రత్యేక చొరవతో రైతుల సమస్యకు పరిష్కారం లభించనుంది. గత ప్రభుత్వంలో ఈ గ్రామానికి చెందిన గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదు. గతంలో కొన్నేళ్లుగా పట్టాదారులుగా ఉన్న రైతులు గత ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ధరణి తర్వాత ఆ హక్కును కోల్పోయారు. రైతులు పేర్లు ఉండాల్సిన స్థానంలో రికార్డుల్లో అటవీభూమిగా నమోదు చేసారు. కాగా ఇప్పుడు ఈ సమస్య భూభారతి ద్వారా తీరనుందని చెప్తుతున్నారు. నారాయణపురం రైతులు ఎదుర్కొంటున్న ఈ సమస్య గురించి ఎమ్మెల్యే మురళీనాయక్ ప్రత్యేక చొరవ చూపి అసెంబ్లీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో అధికారులు నారాయణపురం రైతుల పేర్లు ఉన్న పట్టదారు పాసుపుస్తకాల్లో అటవి అనే పదాన్ని తొలిగించారు. మళ్లీ సర్వే చేసి అర్హులైన రైతులకు అధికారులు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిసింది. దీనిపై సదరు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్‌ను అవమానపరిచిన అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలి

**తుర్కపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.